


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును

భూమి ప్లాట్ నిర్వహణ - అమ్మకం, అద్దె, కొనుగోలు లేదా పెట్టుబడి కోసం నివాస ప్రాంతంలో భవన నిర్మాణం మరియు గృహ ఉపవిభాగానికి అందుబాటులో ఉన్న ఖాళీ పొడి నేల భూమి ప్లాట్‌తో రియల్ ఎస్టేట్ భావన.




కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 141 తూర్పుగోదావరి జిల్లా ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు : 12 వెల : 2/-

పునర్నిర్మాణ దిశగా

# రాష్ట్రం గాడిన పడుతోంది



**ఆర్థిక పరిమితుల మధ్య సంస్కరణలతో వృద్ధి పథం - స్థూల రాష్ట్ర ఉత్పత్తి, తలసరి ఆదాయంలో పెరుగుదల**

**శ్వేతపత్రాలతో గత దుష్పరిపాలన వెలుగులోకి : గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసి అన్ని రంగాల్లో స్పష్టమైన ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించారని ఆయన గుర్తుచేశారు. గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి వల్ల ఏర్పడిన అసమతుల్యతలను సరిచేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని తెలిపారు. రుణ భారం తగ్గించి ఆర్థిక వ్యవస్థను స్థిరపరిచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నామని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ వెల్లడించారు. 2025–26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం స్థూల రాష్ట్ర ఉత్పత్తి రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ఇది 10.75 శాతం వృద్ధి రేటును మిగతా .. 2లో..

చంద్రబాబు అధ్యక్షతన

## మంత్రివర్గ సమావేశం

**24 అజెండా అంశాలకు ఆమోదం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని NREDCAPకు కంప్రెస్డ్ బయోగ్యాస్ మిగతా .. 2లో..

వైఎస్సార్‌సీపీ నిరసనలతో

## దద్దరిల్లిన సభ



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే, గవర్నర్ ప్రసంగంలో అన్ని అబద్ధాలు, అసత్యాలు ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రశ్నిస్తూ.. ప్రతిపక్ష నేతలు, వారి ఇళ్లపై జరుగుతున్న దాడులను సభ వేదికగా ఖండించారు. ఏపీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కూటమి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సహా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ వద్ద నిరసనలు తెలిపారు. ప్లకార్డులు పట్టుకుని వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తామనే కారణంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల తరఫున గళం విప్పేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనన్నారు. ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తోందని.. రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై కచ్చితంగా గళం వినిపిస్తామన్నారు. అనంతరం, సభలో గవర్నర్ ప్రసంగంపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో మిగతా .. 2లో..

11వ తేదీ.. 11 మంది..

## 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు

**స్పీకర్ అయ్యన్న పాత్రుడు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ లాబీలో మీడియాతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు సరదా వ్యాఖ్యలు చేశారు. వైకాపా సభ్యులు గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభకు హాజరై కాసేపు నిరసన తెలిపి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో స్పీకర్ స్పందిస్తూ "11వ తేదీన 11 మంది 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు!.. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా..!" అని వ్యాఖ్యానించారు. సభ్యు లు సభా సంప్రదాయాలను పాటిస్తే మంచిదని చెప్పారు.

వైకాపా కుట్రల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకాపా కుట్రల పట్ల తెదేపా, జనసేన, భాజపా సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా విధ్వంస కుట్రలను ఈ సందర్భంగా పవన్ లేవనెత్తారు. మతాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైకాపా చూస్తోందన్నారు.

**సభలో మాట్లాడే కంటెంట్ ముఖ్యం : పయ్యావుల**

సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే.. కంటెంట్ ఎంత మాట్లాడామనేదే ముఖ్యమని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దావోస్‌లో సీఎం, తాను కలిసే ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేశామని చెప్పారు. 7 నిమిషాల్లో ప్రతి అంశాన్ని సీఎం వివరించి సమావేశాలను ముగిం చేవారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను సీఎం కలవగలిగారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో సభ్యులు కూడా సభలో ఎక్కువ విషయం చెప్పగలగాలన్నారు.

గ్రూప్-1 మూల్యాంకనంలో

## అక్రమాలు నిగ్గుతేల్చేందుకు సిట్

**ఏపీ హైకోర్టు ఆదేశం**




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. అదనపు డీజీ స్థాయి అధికారి మిగతా .. 2లో..

## మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్




**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్ లభించింది. అంబటికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గతేడాది నవంబర్ 12న నమోదైన కేసులో బెయిల్ మంజూరు చేస్తూ గుంటూరు కోర్టు తీర్పును వెలువరించింది. నవంబర్ 12న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టింది. ఆ ర్యాలీ నిర్వహించే సమయంలో అంబటి తమ విధులకు ఆటంకం కలిగించారంటూ పోలీసులు మిగతా .. 2లో..

ఏపీలో నలుగురు మంత్రులకు

## బెదిరింపు లేఖలు

**మంత్రి కందుల దుర్గేష్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో నలుగురు మంత్రులకు బెదిరింపు లేఖలు వచ్చాయి. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తనతో పాటు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్‌కు మావోయిస్టుల పేరుతో పోస్ట్ ద్వారా ఈ లేఖలు వచ్చినట్లు చెప్పారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. "మావోయిస్టుల పేరిట వచ్చిన ఈ లేఖలు చూసి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. వ్యక్తిగతంగా, శాఖాపరంగా మిగతా .. 2లో..

మహా శివరాత్రి పండుగ సందర్భంగా

## విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి

**విద్యుత్ డిస్కాములకు ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు**




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలు, పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ డిస్కమ్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ఇంధన శాఖ మంత్రి బుధవారం డిస్కమ్‌ల సీఎండీలు ఎల్.శివశంకర్, ఐ.పృథ్వీ తేజ్, పి.పుల్లారెడ్డిలతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మిగతా .. 2లో..

మనమెక్కడ చమురు కొనాలో

## అమెరికా చెబుతోంది

**ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు. తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు. "ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు మిగతా .. 2లో..

సాధువులపై భూమన

## అనుచిత వ్యాఖ్యలు చేశారు

**సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి**



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాధువులపై వైకాపా నేత భూమన కరుణాకర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. వైకాపా అజెండాను భూమన బయటపెట్టారని విమర్శించారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "సాధువులపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. మాకు కుటుంబం లేదు. సమాజమే మా కుటుంబం. మాకు రూ.కోట్లు ఎందుకు? దేవుడు ఇచ్చిన సంపద ఉంది. ప్రాణాలు పోయినా వేంకటేశ్వరస్వామి కోసం పోరాడతాం. తప్పు జరిగిందని మిగతా .. 2లో..

ఆమె మాట్లాడిన తీరుబాగోలేదు..

## అందుకే టారిఫ్‌లు పెంచాను

**స్విస్ నేతపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్**



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై సుంకాల మోతమోగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. స్విట్జర్లాండ్‌పై టారిఫ్‌లు పెంచడం వెనక విచిత్రమైన కారణాన్ని చెప్పారు. ఆ దేశానికి చెందిన నేత మాట్లాడిన తీరు తనకు నచ్చలేదని.. అందుకే అదనంగా మరో తొమ్మిది శాతం పెంచానని చెప్పారు. ఓ మీడియా సంస్థ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## పునర్నిర్మాణ దిశగా రాష్ట్రం గాడిన పడుతోంది

సూచిస్తుందని చెప్పారు. తలసరి ఆదాయం రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి నమోదైందని గణాంకాలతో వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టు ఆలస్యం, విద్యుత్ రంగం సమస్యలు, సహజ వనరుల వినియోగంలో లోపాలు, మద్యం విధానాల్లో అవకతవకలు, శాంతిభద్రతల క్షీణత, మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందుంచామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీల అమలుపై దృష్టి సారించామని, పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని సంపన్నం, ఆరోగ్యకరం, సంతోషకరంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ పరివర్తనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిస్తూ, ఐక్య లక్ష్యంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తన ప్రసంగాన్ని ముగించారు.

## మంత్రివర్గ సమావేశం

ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం చీ=జుణజూ్రాకి కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31,000 లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ూ్రూాణజ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## దద్దరిల్లిన సభ

అన్నీ అబద్దాలేనని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్‌తో కూడా అబద్ధాలు చెప్పించడం బాధాకరమని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతి భద్రతలపై నిలదీయనివ్వరు.. అంటూ నినాదాలు చేశారు. తిరుమల లడ్డూపై తప్పుడు ప్రచారం, సభ్యుల హక్కులను కాపాడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. నినాదాలు తెలిపారు. ఎన్టీఆర్ భవన్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ ను గవర్నర్ చదువుతున్నారు. తన ప్రసంగంలో చదువుతున్నది వాస్తవమా కాదా అని కూడా గవర్నర్ చూడటం లేదు. 3.2 లక్షల కోట్లు అప్పులు చేసి ఎవరికిచ్చారు? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఏపీలో అశాంతి, అశ్లీల నృత్యాల పాలన సాగుతోందని.. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి లేదన్నారు. మహిళా సాధికారత కొరవడింది.. రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పాలనా వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఉద్యోగులపై ఈ ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వం తెచ్చే ఒత్తిడితో ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించకుండా వేధిస్తోంది. వాలంటీర్లకు హామీలిచ్చి ఈరోజు రోడ్డున పడేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాటతప్పారు. ఉద్యోగాలిస్తామని మాయమాటలు చెప్పి యువతను మోసం చేశారు. దేశంలోనే గవర్నెన్స్‌లో ఏపీ అట్టడుగు స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇవన్నీ గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చేర్చలేదని నిలదీశారు. అనంతరం, సభను వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు.

## ఏపీలో నలుగురు మంత్రులకు బెదిరింపు లేఖలు

ఎక్కడా ఎలాంటి తప్పులు లేవు. మావోయిస్టుల లేఖలు ఇలా ఉండవు.. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఇలా రాసి ఉంటారు" అని అన్నారు. దీనిపై తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మంత్రి దుర్గేష్ కార్యాలయ అధికారులు తెలిపారు.

### గ్రూప్-1 మూల్యాంకనంలో

## అక్రమాలు నిగ్గుతేల్చేందుకు సిట్

సిట్‌కు నేతృత్వం వహించాలని, మార్చి 16వ తేదీలోపు దర్యాప్తు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం నిర్దేశించింది. కేసు దర్యాప్తులో రాష్ట్రం వెలుపలి ఫోరెన్సిక్ నిపుణుల సాయం తీసుకోవాలని సూచించింది. ఎంపికైన అభ్యర్థుల జవాబుపత్రాలు భద్రంగా ఉన్నాయో, లేదో నిర్ధారించాలని స్పష్టం చేసింది. జవాబు పత్రాలు తారుమారు చేశారా? అనే అంశాన్నీ ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించాలని ఆదేశించింది.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్

అంబటిపై కేసు నమోదు చేశారు. తాజా, కోర్టు తీర్పుతో ఈరోజే అంబటి రాంబాబు విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అంబటి రాంబాబు బెయిల్‌కు సంబంధించి పూచికత్తుల వ్యవహారం ఇప్పటికే పూర్తయ్యింది. అంబటి తరఫు న్యాయవాదులు పదివేల రూపాయలు చొప్పున రెండు పూచీకత్తులు కోర్టుకు సమర్పించారు. రిలీజింగ్ ఆర్డర్ తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు బయల్దేరారు.

## విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి

టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే శివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా సన్నద్ధతపై ఆయన సమీక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రధాన శివాలయాలు , ఇతర దేవాలయాలకు వెళ్లే అవకాశం ఉన్నందున, నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరం అని మంత్రి పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం కోసం, ధార్మిక కార్యక్రమాలు అంతరాయం లేకుండా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పండుగ కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు 24ఇ7 మెయింటెనెన్స్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అనుకోని సమస్యలు తలెత్తకుండా ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పంపిణీ లైన్లపై ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని, ఫీల్డ్ అధికారులందరూ అలర్ట్‌గా ఉండి కచ్చితమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉండేలా చూడటం ప్రాధాన్యమైన , కాలపరిమితి కలిగిన పని అని, భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకునేలా ప్రతి డిస్కమ్ సక్రమంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## అమెరికా చెబుతోంది

ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించింది" అని రాహుల్ గాంధీ అన్నారు.

### ఒప్పందంతో అమెరికాకే మేలు

"మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోంది. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### రాహుల్ ప్రసంగంపై రగడ

బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బడ్జెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

## అనుచిత వ్యాఖ్యలు చేశారు

తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అంగీకరిస్తున్నందున ఆయన క్షమాపణ చెప్పాలి. హిందూ సంఘాల ప్రతినిధులు మౌనంగా ఉండటంతోనే వైకాపా నేతలు రెచ్చిపోయి మాట్లాడుతున్నారు"అని శ్రీనివాసానంద సరస్వతి అన్నారు.

## అందుకే టారిఫ్‌లు పెంచాను

ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "స్విట్జర్లాండ్‌పై 30 శాతం టారిఫ్‌లు విధించాను. అసలు ఆ మొత్తం చాలా తక్కువ. సుంకాల విధింపు తర్వాత నాకు ఒక ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆ దేశ ప్రధాని కాల్ చేశారని అనుకున్నాను. అప్పుడు ఆ నేత మాట్లాడిన తీరు నాకు నచ్చలేదు. 'సర్.. మాది చాలా చిన్నదేశం. ఈ సుంకాలు మేం భరించలేం' అని అన్నారు. మీది చిన్నదేశమే అయినా అమెరికాతో జరుపుతోన్న వాణిజ్యంలో 42 బిలియన్ డాలర్ల మిగులు ఉందని చెప్పాను. అయినా మాది చిన్నదేశం అంటూ ఆమె పదేపదే అదే మాట చెప్పారు. నాకు ఆమె మాట్లాడిన తీరు నచ్చలేదు. అందుకే సుంకాలు తగ్గించడానికి బదులు.. 30 శాతం నుంచి 39 శాతానికి పెంచాను. ఎలాంటి సుంకాలు చెల్లించకుండా మా దేశానికి స్విస్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. స్విస్ ఫెడరల్ కౌన్సిల్ సభ్యురాలైన కరిన్ కెల్లర్ సట్టర్ నుంచి ఈ ఫోన్ కాల్ వచ్చింది. కొన్నివారాల క్రితం కూడా దావోస్ వేదికగా ఈ ఐరోపా దేశాన్ని ఉద్దేశించి ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు.

### అమరావతికి కేంద్రం మరో గుడ్‌న్యూస్..

## షురూ కానున్న రాజధాని పనులు



కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతికి భారీగా నిధులు కేటాయించింది. గత ఏడాది బడ్జెట్‌లో అమరావతికి ప్రకటించిన సాయాన్ని ఇప్పటికే విడుదల చేసింది. లోక్‌సభలో ఈ మేరకు కేంద్రం ప్రకటన విడుదల చేసింది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. అమరావతికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ తెలిపింది. అమరావతికి రూ.1500 కోట్ల సాయం ప్రకటించింది. ప్రత్యేక సాయంగా వీటిని ప్రకటించింది. గత జనవరి వరకు అమరావతికి ఏకంగా రూ.750 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు వైసీపీ ఎంపీ పరిమళ్ సత్వానీ అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ సహాయమంత్రి పంకచ్ చౌధరి సమాధానమిచ్చారు. అమరావతికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందనే ప్రశ్నగా.. ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. దీంతో పాటు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా ఏపీకి రూ.5,120 కోట్లు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

### అమరావతికి నిధులు

2025-26 బడ్జెట్‌లో అమరావతికి రూ.15 వేల కోట్ల సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా ఇప్పటివరకు బ్యాంకుల నుంచి రూ.7,245 కోట్ల సాయాన్ని అందించింది. గత కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన దానిలో దాదాపు 90 శాతం ఇప్పటికే విడుదల చేసింది. ఇక మిగిలిన 10 శాతం ప్రత్యేక నిధులను గ్రాంట్ కింద ఏపీ ప్రభుత్వానికి కేంద్రం అందించనుందని కేంద్ర సహాయమంత్రి పంకజ్ చౌధరి స్పష్టం చేశారు. త్వరలోనే మిగిలిన నిధులను కూడా విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. అమరావతికి సాయం అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి భారీగా నిధులు అందుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అమరావతి అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కేంద్రం నుంచి నిధులు అందుతుండటంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

### కేంద్ర మంత్రులతో భేటీ

కాగా ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీలతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. చంద్రబాబు హస్తిన పర్యటనలో ఉన్న సమయంలోనే కేంద్రం నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో చంద్రబాబు పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామాన్, హోంమంత్రి అమిత్ షా, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా అమిత్ షాతో జరిగిన భేటీలో అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ చట్టబద్ధత తీసుకురావడంపై చర్చించారు. త్వరలో పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టాల్సిందిగా కోరారు. ఈ మేరకు కేబినెట్‌లో బిల్లుకు ఆమోదం తెలిపాక పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. కేంద్రం కూడా ఈ బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది.

## విజయవాడ, విశాఖ మెట్రోపై సూపర్ న్యూస్..

### త్వరలో కేంద్రం కీలక నిర్ణయం.. పనులు షురూ..



ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్. విశాఖపట్నం, విజయవాడ మెట్రోపై కేంద్ర ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. డీపీఆర్‌లను త్వరలోనే ఆమోదించనుందని తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ అయ్యారు. విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీలోని విశాఖపట్నం, విజయవాడలో మెట్రో నిర్మాణం చేపట్టే ప్రక్రియ ఎప్పటినుంచో కొనసాగుతోంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి ఉన్న సమయంలో ఏపీలో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇప్పటికే ఈ రెండు నగరాల్లో మెట్రో నిర్మాణాలకు కేంద్రం అనుమతులు కూడా జారీ చేసింది. వీటికి సంబంధించిన డీపీఆర్‌లు రెడీ అవ్వగా.. కేంద్ర ప్రభుత్వానికి గతంలో పంపించారు. ఈ డీపీఆర్‌లో కొన్ని మార్పులు చేర్పుల చేసి కేంద్రం త్వరలో ఆమోదించనుంది. విజయవాడ మెట్రోకు కొన్ని సవరణలను చేయాలని పరిశీలిస్తుండగా.. త్వరలోనే దానికి కూడా కేంద్రం నుంచి ఆమోదం లభించనుంది. దీంతో ఈ రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల నిర్మాణానికి ఇది ముందడుగుగా చెప్పవచ్చు.

### మొత్తం రూ.42 వేల కోట్లతో ప్రాజెక్ట్

విజయవాడ, విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి రూ.42 వేల కోట్లు అవసరమవుతుందని ఏపీ ప్రభుత్వం అంచనా వేసింది. మొదటి దశ పనులకు రూ.22 వేల కోట్లు అవసరం కానున్నాయి. ఇక విశాఖ మెట్రో కోసం రూ.12 వేల కోట్లు, విజయవాడ మెట్రోకు రూ.11 వేల కోట్ల ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. విశాఖ మెట్రో నిర్మాణంలో కేంద్రం పాలుపంచుకోనుంది. కేంద్రం 20 శాతం నిధులు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఈక్విటీ షేర్ 40 శాతంలో రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, కేంద్రం 20 శాతం పంచుకోనున్నాయి. ఇక ప్రాజెక్ట్ కోసం అవసరమైన మిగతా నిధులు ప్రపంచ బ్యాంకులు, ఏడీబీ బ్యాంకుల నుంచి రుణంగా తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రుణాలకు తీసుకునేందుకు కేంద్రం హామీ ఇవ్వనుండగా.. ఏపీ ప్రభుత్వం 30 ఏళ్లల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

### ఈ రూట్లల్లో మెట్రో

-తొలి దశలో విశాఖ స్టీల్ ప్లాంట్-కొమ్మాది కూడలి, గురుద్వారా- పాత పోస్టాఫీసు, తాటిచెట్లపాలెం- చినవాల్తేరు రూట్లలో మెట్రో నిర్మాణం చేయనున్నారు. మొత్తం 46.23 కిలోమీటర్ల మేర మెట్రో లైన్ ఉండనుంది. ఇక రెండో దశలో కొమ్మాది- భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు నిర్మించనున్నారు. 30.67 కిలోమీటర్ల మేర ఈ లైన్ ఉండనుంది

-తొలి దశలో పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఒక మెట్రో కారిడార్ ఉండనుంది. ఇక రెండో దశలో బస్టాండ్ నుంచి అమరావతి వరకు ఉంటుంది

-విశాఖ, విజయవాడ మెట్రోకు ఇప్పటికే టెండర్లు ఖరారు చేశారు. కానీ కేంద్రం నుంచి డీపీఆర్‌లకు ఇంకా అనుమతి లభించలేదు. త్వరలో డీపీఆర్‌లను కేంద్రం ఆమోదించనుంది. ఆ తర్వాత పనులు మొదలుకానున్నాయి

-ఇటీవల కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ, విజయవాడ మెట్రోపై చర్చించారు.

## శివుడు కలలోకి వచ్చి ఇలా చెప్పాడు.. ఆ భక్తుడు ఏం చేశాడో చూస్తే స్టన్

తూర్పుగోదావరి జిల్లాకు చెందిన భక్తుడు చిలక భార్గవ సాయితేజ శివుడి ఆజ్ఞగా భావించి, నాణాలతో ప్రత్యేకమైన శివలింగాన్ని తయారుచేశాడు. సుమారు రూ. 1.3 లక్షల విలువైన నాణాలతో రెండు నెలలపాటు శ్రమించి దీనిని రూపొందించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆ వివరాలు ఇలా.. తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం మండలం కొవ్వూరుపాడు గ్రామానికి చెందిన శివభక్తుడు చిలక భార్గవ సాయితేజ, తన అసాధారణ భక్తితో ఒక ప్రత్యేకమైన శివలింగాన్ని రూపొందించాడు. సాధారణ నాణాలకు ఆధ్యాత్మిక విలువను ఆపాదించి, సుమారు రూ. 1.3 లక్షల విలువైన నాణాలతో ఈ శివలింగాన్ని తయారుచేశారు. తన కలలో శివుడు నాణాలతో శివలింగం చేయమని ఆదేశించాడని, ఆ కలను శివుడి ఆజ్ఞగా భావించి ఈ కార్యానికి పూనుకున్నానని సాయితేజ వెల్లడించాడు. రెండు నెలల పాటు రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, పది రూపాయల నాణాలను సేకరించాడు. స్నేహితులు, ఇతర భక్తులు ఈ నాణాల సేకరణలో అతడికి సహకరించారు. సాయితేజ తండ్రి చిలక గంగేశ్వరరావు, తల్లి యోజన కపూసి రత్నం. చిన్నప్పటి నుంచీ శివుడంటే తనకు ఎంతో ఇష్టమని సాయితేజ తెలిపాడు. ఈ ధనలింగాన్ని పట్టిసీమలో ఉన్న వీరభద్రస్వామి ఆలయంలో ప్రతిష్టించి, మహాశివరాత్రి సందర్భంగా నిత్య పూజలు జరిగేలా చూడాలనే ఆలోచనతో ఈ బృహత్కార్యాన్ని చేపట్టాడు. గతంలో సాయితేజ అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమలకు కాలినడకన పాదయాత్ర చేశాడు. ఆ అనుభవం తన జీవితాన్ని మార్చిందని, తిరిగి



వచ్చాక తన ఇంటి దగ్గర శబరిమల ఆలయ నమూనాలోనే ఒక చిన్న గుడిని నిర్మించుకున్నానని తెలిపాడు. ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తితోనే ఇప్పుడు నాణాలతో శివలింగాన్ని తయారుచేశానని వివరించాడు. శివయ్య ఆజ్ఞ లేనిదే ఏమీ చేయలేమని, ఈ శివలింగ నిర్మాణం కూడా ఆయనే చేయించారని సాయితేజ దృఢంగా నమ్ముతున్నాడు.

# ఎడిటర్ వాయిస్

## కూటమి ఎమ్మెల్యేలకు పవన్ కళ్యాణ్ అల్టిమేటం.. జాగ్రత్త సుమీ!

కూటమి ఎమ్మెల్యేలను అప్రమత్తం చేస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో 15 ఏళ్లపాటు అధికారంలో ఉండాలంటే ఎమ్మెల్యేలు అంతా అప్రమత్తంగా నడుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా విపక్షం వైసీపీ చేస్తున్న కుట్రల విషయంలో కూటమి ఎమ్మెల్యేలు జాగ్రత్తగా వ్యవహరించాలని పవన్ హెచ్చరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సభలో అనుసరించాల్సిన వ్యూహంపై కూటమి ఎమ్మెల్యేల సంయుక్త సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు విస్తృత చర్చకు దారి తీశాయి. కూటమిని విడగొట్టేందుకు విపక్షం వైసీపీ కుట్రలు చేస్తోందని పవన్ ఆరోపించారు. రకరకాల వ్యూహాలతో కూటమిని చీల్చాలని వైసీపీ ప్లాన్ చేస్తోందని పవన్ అన్నారు. ఎన్నికల్లో ఎలాగైతే పని చేశామో ఇప్పుడూ అదే స్ఫూర్తితో పనిచేయాలని, వైసీపీ కుట్రలను విచ్ఛిన్నం చేయాలని పవన్ పిలుపునిచ్చారు. కూటమి పార్టీలో మరో 15 ఏళ్లపాటు ఐక్యంగా ఉండాలని పవన్ ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం సుదీర్ఘ కాలం పాటు కొనసాగాల్సిన అవసరం ఉందని పవన్ స్పష్టం చేశారు. కేవలం ఐదేళ్ల పరిపాలన సరిపోదని, కూటమి మరో 15 ఏళ్లు కొనసాగాలని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్టాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి స్థిరమైన, బలమైన పాలన అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంటే, వైసీపీ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి కుట్రలను ఎమ్మెల్యేలు ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకం కావాలని ఆయన సూచించారు. పవన్ తాజా వ్యాఖ్యలు రాజకీయంగా విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. ప్రధానంగా గత కొంతకాలంగా కూటమిలో నేతల మధ్య విభేదాల సృష్టికి ప్రయత్నం జరుగుతోందన్న పవన్ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఉంటే అధికారం చేజారిపోదని డిప్యూటీ సీఎం పవన్ నమ్ముతున్నారు. కూటమి నిరాంటంకగా కొనసాగాలని ఆయన బలంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో కార్యకర్తలు, నాయకులు సర్దుకుపోవాలని ఎప్పటికప్పుడు పిలుపునిస్తూనే ఉన్నారు. మూడు పార్టీలు కలిసి పనిచేయడమంటే అంత తేలికైన విషయం కాదని పవన్ చెబుతున్నారు. ఈ కారణంగానే కార్యకర్తలను తరచూ అప్రమత్తం చేస్తూ కూటమిలో భేదాభిప్రాయాలు తలెత్తకుండా జాగ్రత్త వహిస్తున్నారని అంటున్నారు. అటువైపు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సైతం పవన్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నట్లు చెబుతున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## ఒకే కుటుంబంలో ఐదుగురి ఆత్మహత్య



**మథుర, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర జిల్లాలో ఒక జంట, వారి ముగ్గురు చిన్నారులు తమ నివాసంలో శవాలై కనిపించారు. ఈ ఘటన ఖప్పర్‌పూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. దీన్ని పోలీసులు సామూహిక ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు. ఘటనా స్థలంలో ఆత్మహత్య లేఖ, గోడపై రాసిన సందేశంతోపాటు ఆ ఇంటి పెద్ద తన ఫోన్‌లో చిత్రీకరించిన ఒక వీడియోను కనుగొన్నట్లు పోలీసులు వెల్లడించారు. మరణించిన వారిని మనీశ్ కుమార్ (35) అనే రైతు, ఆయన 32 ఏళ్ల భార్య, హనీ (8), ప్రియాన్షి (5) అనే ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ప్రతీక్‌లుగా గుర్తించామని ఎస్సెస్పీ శ్లోక్ కుమార్ తెలిపారు. తమ మరణానికి ఎవరూ కారణం కాదని, తమ జీవితాన్ని తామే ముగించుకోవాలనుకున్నట్లు మనీశ్ తను చిత్రీకరించిన వీడియోలో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

## అనిశా వలలో మాదాపూర్ ఎస్సై

### నిందితుడి నుంచి రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



**మాదాపూర్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోర్టు ఉత్తర్వుల ప్రకారం నోటీసులు ఇచ్చి నిందితుడిని విచారించాల్సిన మాదాపూర్ ఠాణా ఎస్సై... అదే నిందితుడి నుంచి లంచం తీసుకుంటూ మంగళవారం అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు దొరికిపోయాడు. అనిశా డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన ప్రకారం.. మాదాపూర్‌లోని ఓ ఐటీ కంపెనీ నిర్వాహకుడు.. యూసుఫ్‌గూడకు చెందిన, ఓ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న మహిళకు నగదు ఇవ్వాలి. డబ్బు ఇవ్వకపోగా వేధిస్తుండటంతో ఆమె ఇటీవల మాదాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఎస్సై గంద్ర వినయ్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నిందితుడు కోర్టును ఆశ్రయించాడు. నిందితుడికి నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఉత్తర్వులిచ్చింది. విచారణ క్రమంలో ఎస్సై రూ.లక్ష లంచం డిమాండ్ చేయగా, రెండు విడతలుగా నగదు ఇచ్చేలా నిందితుడికి, ఎస్సైకి మధ్య ఒప్పందం కుదిరింది. అయితే నిందితుడు అనిశాను ఆశ్రయించాడు. 'ఒప్పందం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో మొదటి విడత సొమ్ము రూ.50 వేలు.. మాదాపూర్ ఠాణా సమీపంలోని నీరూస్ జంక్షన్ వద్ద నిందితుడు.. ఎస్సై వినయ్‌కి ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాం. ఎస్సైని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం' అని అనిశా డీఎస్పీ వెల్లడించారు.

## పులి దంతాలు, గోళ్లతో అక్రమ వ్యాపారం



### ఇద్దరు నిందితుల అరెస్టు

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పులి అవయవాలను అక్రమంగా రవాణా చేయడంతోపాటు అమ్మేందుకు ప్రయత్నించిన ఓ ముఠా కార్యకలాపాలను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) హైదరాబాద్ జోనల్ ఛేదించింది. ప్రత్యేక ఆపరేషన్‌లో మూడు పులి దంతాలు, ఏడు గోళ్లను స్వాధీనం చేసుకుంది. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని.. అటవీ శాఖ అధికారులకు అప్పగించింది. డీఆర్ఐ, అటవీశాఖ అధికారుల కథనం ప్రకారం..విశ్వసనీయంగా అందిన సమాచారం ఆధారంగా డీఆర్ఐ అధికారులు తొలుత హైదరాబాద్ నాంపల్లిలోని ఓ హోటల్‌లో బసచేసిన నిందితులను సంప్రదించారు. తమను తాము కొనుగోలుదారులుగా పరిచయం చేసుకుని..బేరసారాలు ఆడారు. అనంతరం నిందితులను, వారి దగ్గర ఉన్న పులి దంతాలు, గోళ్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఆయా అవయవాలను కేరళ రాష్ట్రానికి చెందిన జకరియా అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు నిందితులు అంగీకరించారని డీఆర్ఐ, అటవీశాఖల అధికారులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి..న్యాయస్థానంలో హాజరుపరచగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు.

## ఆలస్యంగా వచ్చారని కొట్టిన ప్రిన్సిపల్

### రోడ్డెక్కి ఆందోళనకు దిగిన గురుకుల బాలికలు



**మడికొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తరగతి గదికి ఆలస్యంగా వచ్చారని ఇంటర్ విద్యార్థినులను ప్రిన్సిపల్ కొట్టడంతో వారు రోడ్డెక్కి ఆందోళనకు దిగిన ఘటన హనుమకొండ జిల్లా మడికొండలో చోటుచేసుకుంది. విద్యార్థినులు తెలిపిన ప్రకారం... మడికొండలోని సంక్షేమ గురుకుల విద్యాలయం(సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ)లో ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు 11 మంది సోమవారం తరగతి గదికి రెండు నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి దాసరి ఉమామహేశ్వరి తమను అందరూ చూస్తుండగా జుట్టు పట్టుకుని కొట్టారని, కిందపడ్డ వారిని తన్నారని, కులం పేరిట దూషించారని వాపోయారు. ఈ క్రమంలో మంగళవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు గురుకుల వసతిగృహం నుంచి మడికొండ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ఉపకేంద్రం సమీపంలో రోడ్డుపై బైఠాయించారు. ప్రిన్సిపల్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ.. ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ విద్యార్థినులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా.. మా సెక్రటరీ కృష్ణఆదిత్యతో మాట్లాడే వరకు వెళ్లబోమన్నారు. ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి, అధ్యాపకులు సైతం వచ్చి కళాశాలలో మాట్లాడుకుందామని కోరినా శాంతించలేదు. సీఐ కిషన్ ఒక విద్యార్థినితో గురుకులాల రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సక్రునాయక్‌తో ఫోన్‌లో మాట్లాడించగా... కళాశాలలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకొంటామని, వెంటనే మీ వద్దకు జోనల్ అధికారిని పంపిస్తానని ఆయన హామీ ఇవ్వడంతో విద్యార్థినులు శాంతించారు. అనంతరం ఇన్‌ఛార్జి జోనల్ అధికారి అపర్ణ విద్యార్థినులను తీసుకుని కళాశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్ ఉమామహేశ్వరిని వెంటనే సెలవులో వెళ్లాలని ఆదేశించారు.

## సీసా మూతే.. పాప ప్రాణం తీసింది



**భూదాన్‌పోచంపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** శీతలపానీయం సీసామూత గొంతులో ఇరుక్కొని ఊపిరాడక చిన్నారి మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బందారపు శ్రీకాంత్, నాగరాణి దంపతుల కుమార్తె భవ్యశ్రీ (18 నెలలు) ఇంట్లో ఆడుకుంటూ.. పొరపాటున బాటిల్ మూతను నోట్లో పెట్టుకుంది. అది గొంతులో ఇరుక్కొని ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కాసేపయ్యాక గమనించిన తల్లి చిన్నారిని లేపేందుకు ప్రయత్నించగా చలనం లేకపోవడంతో హుటాహుటిన బీబీనగర్ ఎయిమ్స్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే పాప మృతి చెందినట్లు తెలిపారు.

# వనిత వాయిస్

## పెళ్లయ్యాకా.. వీటిని మార్చుకోనక్కర్లేదట



పెళ్లయ్యాక అమ్మాయిల జీవితంలో చాలా మార్పులొస్తాయంటారు. భర్త, అత్తింటి వాళ్ల ఒత్తిడితో కొన్ని, గొడవలెందుకన్న ఉద్దేశంతో తమకు తామే మరికొన్ని త్యాగాలు చేయడం, సర్దుకుపోవడం.. ఇలాంటి వాటి వల్ల కొంతమంది మహిళలు తమ సొంత గుర్తింపును కోల్పోతుంటారు. అయితే ఇలా ప్రతి విషయంలో సర్దుకుపోవడం, మార్పులు చేసుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం తగ్గే అవకాశాలే ఎక్కువంటున్నారు నిపుణులు. దీనివల్ల శారీరకంగా, మానసికంగానూ పలు సమస్యలు ఎదురవుతుంటాయి. అందుకే పెళ్లయ్యాక కూడా అమ్మాయిలు కొన్ని విషయాల్లో మార్పులు చేసుకోకపోవడమే మేలంటున్నారు.

**ఉద్యోగం.. మన ఇష్టం!**

సమాజంలో మనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టే అంశాల్లో వృత్తిఉద్యోగాలదీ కీలక పాత్రే! అయితే పెళ్లయ్యాక అత్తింటి వారి ఒత్తిడితోనో లేదంటే ఇతర కారణాల వల్లో కొంతమంది అమ్మాయిలు వీటికి దూరంగా ఉండాల్సి రావచ్చు. అది కూడా అయిష్టంగానే! ఈ క్రమంలో ఇతరుల ఇష్టాలకు విలువిచ్చి, మన ఇష్టాలను త్యాగం చేయడం ఎంతవరకు సమంజసం? అనేది ఆలోచించమంటున్నారు నిపుణులు. అందుకే ఈ విషయంలో మిమ్మల్ని మీరు బాధపెట్టుకునే బదులు.. ఉద్యోగం కొనసాగించే విషయంలో మీ భర్త, అత్తింటి వారి అభిప్రాయం పెళ్లికి ముందే తెలుసుకోండి. వాళ్లను ఒప్పించే ప్రయత్నం చేయండి. అదీ కుదరకపోతే.. ఆ సంబంధం విషయంలో పునరాలోచన చేయడం మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వృత్తిఉద్యోగాల విషయంలోనే మీ ఇష్టాలకు విలువివ్వని వారు.. ఆ తర్వాత ప్రతి విషయంలోనూ మిమ్మల్ని, మీ అభిప్రాయాల్ని గౌరవిస్తారన్న గ్యారంటీ ఏముంది?!

**డ్రస్సింగ్..**

తమకు నచ్చినా, నచ్చకపోయినా.. పెళ్లయ్యాక కొందరు అమ్మాయిలు కొన్ని అభిరుచుల్ని మార్చుకుంటారు. డ్రస్సింగ్‌తో పాటు ఆహారపుటలవాట్లలోనూ మార్పులు చేసుకుంటుంటారు. నిజానికి దీనివల్ల ఆత్మవిశ్వాసం తగ్గడంతో పాటు మనం ఏదైనా పొరపాటు చేస్తున్నామేమోనన్న భావనే మనల్ని ఎక్కువగా వేధిస్తుంటుంది. కాబట్టి అభ్యంతరకరంగా లేనంత వరకు అది ట్రెడిషనల్ అయినా, మోడ్రన్ అయినా చక్కటి డ్రస్సింగ్ సెన్స్‌ను కొనసాగించడం మంచిదంటున్నారు నిపుణులు. అంతగా అవసరమనిపిస్తే.. మీ అభిప్రాయాన్ని మీ భాగస్వామితో పంచుకొని వారిని ఒప్పించచ్చు. అలాగే ఆయా విషయాల్లో మీ భాగస్వామి అభిప్రాయాలకు కూడా విలువివ్వడం వల్ల.. ఇద్దరి మధ్య అరమరికల్లేకుండా ముందుకెళ్లచ్చు.

**ఫ్రెండ్స్.. స్ట్రెస్‌బస్టర్స్!**



పెళ్లికి ముందు మనకంటూ ఓ ఫ్రెండ్స్ గ్యాంగ్ ఉంటుంది. వీలు చిక్కినప్పుడల్లా వారితో సమయం గడుపుతూ బోలెడన్ని మధుర జ్ఞాపకాల్ని మూటగట్టుకుంటుంటాం. అయితే పెళ్లి తర్వాత ఒక్కసారిగా దీన్ని మార్చుకోవాలని చెప్పే హక్కు గానీ, అవతలి వారి కోసం మనకు మనమే మన స్నేహాన్ని త్యాగం చేసే అవసరం గానీ లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే.. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికైనా, శారీరక-మానసిక ఉల్లాసానికైనా.. మనకంటూ కొంత సమయం కేటాయించుకోవడం, నచ్చిన వారితో గడపడం ముఖ్యమంటున్నారు.

**పెళ్లైనా.. బాధ్యత మారదు!**



పెళ్లయ్యాక అమ్మాయి పుట్టింటి వారి గురించి పట్టించుకోనక్కర్లేదనే భావన ఇప్పటికీ కొంతమందిలో చూస్తుంటాం. నిజానికి ఇలాంటి ఆంక్షల వల్ల కొడుకులు లేని తల్లిదండ్రుల బాగోగులు చూసే వారే కరువవుతుంటారు. కానీ ఇలా ఆలోచించే సమాజాన్ని పక్కన పెట్టి.. పెళ్లైనా అమ్మాయిలు తమ పూర్వ బాధ్యతల్ని కొనసాగించడమే మంచిదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో తల్లిదండ్రుల బాధ్యత చూసుకోవడం, వృద్ధాప్యంలో వారిని చేరదీయడం, ఆర్థికంగా మీకున్న బాధ్యతల్ని కొనసాగించడం (ఉదాహరణకు.. పొదుపు, రుణాలు చెల్లించడం.. వంటివి).. మొదలైన విషయాల్లో ఎలాంటి మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేదంటున్నారు. ఈ విషయాల్లో పెళ్లయ్యాక తగాదాలు రాకుండా ఉండాలంటే.. మీ భాగస్వామితో ముందే మాట్లాడి నిర్ణయం తీసుకోవడం మంచిదంటున్నారు.

**ఆ విషయంలోనూ..**

పెళ్లయ్యాక చాలామంది అమ్మాయిల ఇంటి పేరు మారుతుంటుంది. ఇది పాత పద్ధతే అయినా.. ఈ రోజుల్లో కొంతమంది పెళ్లైనా తమ తల్లిదండ్రుల ఇంటి పేరునే ప్రతి చోటా ఉపయోగిస్తున్నారు. ఇక మరికొందరు.. తమ పూర్తి పేరు వెనక తమ భర్త పేరు లేదంటే అత్తింటి వారి ఇంటి పేరును చేర్చుకుంటున్నారు. సెలబ్రిటీలే కాదు.. సామాన్యులూ ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను కొనసాగించడం చూస్తున్నాం. కాబట్టి ఈ విషయంలోనూ గొడవలు రాకుండా పెళ్లికి ముందే కాబోయే దంపతులు ఓ నిర్ణయానికి రావడం మంచిదంటున్నారు నిపుణులు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం, 12 ఫిబ్రవరి 2026




www.viswamvoice.com

### 2027 గోదావరి పుష్కరాలు

# మహాశివరాత్రి ఏర్పాట్లపై దిశానిర్దేశం

**ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన - పుష్కర యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక రూట్ మ్యాప్ షటిల్ బస్సుల ప్రణాళిక - అన్నప్రసాదాల పంపిణీ క్రమబద్ధీకరణకు ఆదేశాలు - అత్యవసర సేవలకు ప్రత్యేక కారిడార్ భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ఎస్పీ సూచనలు : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2027 గోదావరి పుష్కరాలు,మహా శివరాత్రి రానున్న నేపథ్యంలో నగరంలోకి వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ సౌకర్యాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, కార్లు, ఆటోరిక్షాలు, మోటార్ సైకిళ్లు తదితర వాహనాలకు సంబంధించి సమగ్ర రూట్ మ్యాప్ రూపొందించాల్సిన అవసరంపై అధికారులతో సమాలోచన చేశారు. ప్రధాన కూడళ్ల సమీపంలో విస్తృత పార్కింగ్ స్థలాలు గుర్తించి, అక్కడి నుండి వివిధ ఘాట్లకు పుష్కర యాత్రికులను ప్రత్యేక షటిల్ బస్సుల ద్వారా తరలించి, తిరిగి అదే మార్గంలో చేరవేసే విధంగా ప్రత్యేక రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. రావులపాలెం, కాకినాడ వయా అనపర్తి కెనాల్ రోడ్డు మార్గం ద్వారా వచ్చే వేమగిరి సెంటర్ నుంచి ధవళేశ్వరం కాటన్‌పేట, బొమ్మూరు సెంటర్, వేమగిరి, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రూట్లను పరిశీలించారు. అలాగే వేమగిరి సెంటర్, ధవళేశ్వరం, బొమ్మూరు, మోరంపూడి, ఆర్టీసీ కాంప్లెక్స్, తూర్పు రైల్వే స్టేషన్ మార్గం, లాలాచెరువు, కాతేరు మీదుగా కోటిలింగాల రేవు వరకు ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ మళ్లింపు, స్థానికుల వాహనాలకు ప్రత్యేక అనుమతుల జారీ వంటి అంశాలపై సమీక్షించారు. గత అనుభవాల దృష్ట్యా సమన్వయం లోపిస్తే అత్యవసర సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొని, ముందస్తు ప్రణాళికతో ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 15 మహాశివరాత్రి సందర్భంగా ఘాట్ల వద్ద, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ముఖ్యంగా అన్నప్రసాదాల పంపిణీ క్రమబద్ధంగా జరిగేలా సంబంధిత శాఖలు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పుష్కరాలు, శివరాత్రి వేడుకలు విజయవంతం కావాలంటే ప్రజలు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రధాన కూడళ్ల వద్ద అదనపు పోలీసు బలగాలు, ట్రాఫిక్ సిబ్బందిని నియమించి వాహనాల రాకపోకలను దశల వారీగా మళ్లించే ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అత్యవసర వాహనాలకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలని సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎస్డీసీ ఇంచార్జి ఆర్డీవో కె.భాస్కర్ రెడ్డి, ఆర్ ఎమ్ సి ఇంజనీరింగ్ అధికారులు, రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, సి.ఐ కాశి విశ్వనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ మోర్చా నూతన కమిటీ నియామకం

## ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు తగరం సురేష్ బాబు నియామక పత్రాల అందజేత




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా నూతన కమిటి కి మోర్చ జిల్లా అధ్యక్షులు తగరం సురేష్ బాబు నియామక పత్రాలను అందజేశారు.జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ, పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఇచ్చేది బిజెపి పార్టీ అని,దళిత సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి అనేక పథకాలు బిజెపి పార్టీ ప్రవేశపెట్టింది అని, అటువంటి బిజెపి పార్టీలో కి మరింత మంది దళిత సోదరులు చేరడానికి ప్రస్తుత ఎస్సీ మోర్చా నూతన కమిటీ ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ ఫలాలను అందించేలా కమిటీ కార్యాచరణ ఉండాలని బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర కోరారు.

# దోమలు పట్టుకోవడం ఎలా?

## ఇన్సెక్ట్ కలెక్టర్లకు ప్రాక్టికల్ ట్రైనింగ్ - 15 ఏళ్ల తరువాత పున :శిక్షణ



**విశ్వం వాయిస్ న్యూస్ :** కీటకాల (దోమలు) సేకరణ ఉద్యోగుల్లో (ఇన్సెక్ట్ కలెక్టర్లు) నైపుణ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దోమల సంతతిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు మెళుకవలను వివరిస్తున్నారు. మలేరియా వచ్చేందుకు కారణమయ్యే ఎనాఫిలిస్ దోమ, డెంగీ/ చికెన్ గునియా కారణమైన ఎడిస్, ఫైలేరియా/మెదడు వాపు వచ్చేందుకు కారణమయ్యే క్యూలెక్స్ దోమల లార్వా దశను, పెద్ద దోమలను గుర్తించడంపై శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా వివరిస్తున్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా 2011 సంవత్సరం తరువాత గడిచిన రెండు రోజులుగా ప్రాక్టికల్స్ కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు మంగళగిరిలో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మలేరియా కేసులు ఎక్కువగా ఉండే ఎన్టీఆర్ జిల్లా విజయవాడ శివారులోని జక్కంపూడి , ఇతర చోట్ల ఉండే కీటకాల రకాలు, వాటి ఉనికి, కదలికలు, వృద్ధి, గుర్తింపు అంశాలపై ఇన్సెక్ట్ కలెక్టరు బుధవారం తెల్లవారుజామున శిక్షణ పొందారు.

**మంత్రి ఆదేశాల మేరకు...**

వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగుల విధుల నిర్వహణకు తగ్గట్లు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు ఈ విషయంలో రాజీ ధోరణి అవలంబించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే 2011 తర్వాత ఇన్సెక్ట్ కలెక్టర్లకు శిక్షణకు అధికారులు చర్యలు చేపట్టారు.

**'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ ద్వారా పట్టివేత**

దోమలు పట్టుకోవడం ఎలా? అవి ఏ సంతతికి చెందినవి, వాటివల్ల వచ్చే సమస్యలపై ఉద్యోగులకు శిక్షణలో సీనియర్లు అవగాహన కలిస్తున్నారు. సాధారణంగా పట్టుకుంటే దోమలు ప్రాణాలు విడుస్తాయి. కానీ 'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ ద్వారా దోమలు పట్టుకుంటారు. గోడలు, మూలాలు, మరుగుదొడ్లు, ఇతర ప్రదేశాలపై విశ్రాంతి దశ (ముఖ్యంగా రాత్రి సమయాల్లో) ఉన్నప్పుడు టార్చ్ లైట్ సాయంతో 'మస్కిటో కలెక్షన్ ట్యూబ్ను నోట్లో పెట్టుకుని పీల్చుతారు. అప్పుడు దోమలు ట్యూబ్లోనికి వెళ్లి తెరగా ఉన్నచోట అగిపోతాయి. వాటిని ప్రత్యేకంగా పరీక్షించి, పట్టుబడిన దోమలు ఏ రకం, వాటివల్ల ఎటువంటి జ్వరాలు వస్తాయన్న దానిపై అవగాహనకు వస్తారు.అలాగే వాటి నిరోధానికి చర్యలు తీసుకుంటారు నీటి గురించి శిక్షణలో సమగ్రంగా వివరిస్తున్నారు.

**సత్వరం చర్యలు తీసుకునేలా..!**

దోమల వల్ల వచ్చే సమస్యలను గుర్తించి, స్థానిక జిల్లా మలేరియా, ఇతర అధికారులకు తెలియచేసి, నిరోధ చర్యలు తీసుకునే విధంగా వీరు వ్యవహరిస్తారు. సమాచారాన్ని అనుసరించి, సదరు అధికారులు యాంటీ లార్వా ఆపరేషన్, ఇండోర్ స్పేస్, ఇండోర్ రెసిడ్యుల్ స్ప్రే, ఫాగింగ్ వంటి చర్యలు తీసుకుంటారు. ఇన్సక్ట్ కలెక్టరు తమ జోన్ పరిధిలో 'హాటుస్పాట్'గా గుర్తించిన చోట్ల కీటకాల విస్తృతిని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, అదనపు సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరి తెలిపారు.

**అవేర్' విధానంతో మరింత ఉపయుక్తం..**

రాబోయే రోజుల్లో గడిచిన రెండు, మూడు సంవత్సరాల్లో ఎక్కువగా కేసులు వచ్చిన సదరు ప్రాంతాల గుర్తించి ముందుగానే 'అవేర్' (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా అలర్ట్ జిల్లా అధికారులకు వస్తుంది. దీనివల్ల ప్రాథమిక దశలోని అవసరమే చర్యలు తీసుకున్నందుకు వీలు ఏర్పడుతుంది. మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లలో కొందరు ఇన్సెక్ట్ కలెక్టర్లుగా కూడా కొన్నిచోట్ల వ్యవహరిస్తున్నారు, ఇన్సెక్ట్ కలెక్టర్ల కొరత ఉన్నచోట్ల వీరి సేవలు వినియోగిస్తున్నారు. దోమల వృద్ధి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు బాగా ఉపయోగపడనున్నాయి.

### బాధితులకు కంబాల శ్రీనివాస్

# పదివేలు, 25 కేజీల బియ్యం పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండలోని కొత్త జంబూపట్నం గ్రామానికి చెందిన కాకరపల్లి దేవి తాటాకిల్లు ఇటీవలే కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. బుధవారం బీజేపీ నాయకులు నాగా వీరాంజలి రమేష్ దంపతులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావుకు తెలియజేయగా, కంబాల తక్షణమే స్పందిస్తూ పదివేలు రూపాయలు, 25 కేజీల బియ్యాన్ని రామసేన సభ్యుల చేతుల మీదుగా బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కంబాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, నాగ వీరాంజలి రమేష్, చింతల కన్నారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### హోటల్ యాజమాన్యాలు

# నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి



**కమీషనర్ టీవీ రంగారావు**

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలోని హోటల్ యజమానులు ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని కమిషనర్ టీవీ రంగారావు ఆదేశించారు. మండపేట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు బుధవారం హోటల్ యజమానులుతో సమావేశం నిర్వహించారు. హోటల్స్, రెస్టారెంట్లు యజమానులతో నాణ్యత ప్రమాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హోటల్స్ రెస్టారెంట్లు యాజమానులకు హోటల్స్ ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. హోటల్స్ లో ప్లేట్ లు, గ్లాసులు పరిశుభ్రంగా కడిగి వాటిని వేడి నీటిలో కడగాలని తెలియజేశారు. మాంసాహారాన్ని నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు తాజా మాంసం ఉపయోగించి మాత్రమే ఆహార పదార్ధములు విక్రయించాలని కోరారు. అట్లు కాకుండా నిల్వ ఉంచిన మాంసం ఆహార పదార్థాలను విక్రయాలు జరిపితే ఆ హోటల్స్, రెస్టారెంట్ల పై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వంటశాల లో వంట చేసే పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ఉగాది లోపు అన్ని హోటల్స్ రెస్టారెంట్ల వంటశాలలో వైట్ వాష్ వేయించాలని కోరారు. వంట చేసే సిబ్బంది హ్యాండ్ గ్లౌజులు, మాస్క్ లు హెడ్ కాప్స్ విధిగా ధరించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పార్సిల్స్ ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్స్ పార్సిల్స్ చెయ్యవద్దని పేర్కొన్నారు. టీ పార్సిల్స్ ప్లాస్టిక్ కవర్లలో వేసి పార్సిల్స్ చెయ్యవద్దని హెచ్చరించారు. పేపర్ గ్లాసు ఉపయోగించకూడని దాని ద్వారా ప్రజలకు అనారోగ్యం వస్తుందన్నారు. బదులుగా గాజు గ్లాసులు, పింగాని కప్పులు, స్టీల్ గ్లాసులు ఉపయోగించాలని హోటల్స్ యజమానులకు తెలిపారు. స్వచ్ఛ మండపేటగా తీర్చిదిద్దే క్రమంలో ప్లాస్టిక్ కవర్లు పూర్తిగా వినియోగించరాదని పేర్కొన్నారు.దాని బదులుగా హోటల్స్ యాజమానులు తప్పకుండా పరిశుభ్రత పాటించి అరటి ఆకులు విస్తరాకులతో మాత్రమే టిఫిన్స్, భోజనాలు పార్సిల్స్ చేయాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, స్వర్ణ వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో 370 కిలోల గంజాయి



**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పెద్ద కోరుమిల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో 15 బస్తాలలో గంజాయి గుర్తించిన ఘటన చోటు చేసుకుంది. రంపచోడవరం సిఐ సన్యాసి నాయుడు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధి కోరుమిల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతం లో గంజాయి ఉందనే సమాచారం తో తన సిబ్బందితో ఆ ప్రాంతం లో తనిఖీలు నిర్వహించగా 15 తెల్లని ప్లాస్టిక్ సంచులలో 370 కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించామని ఆయన తెలిపారు. ఈ కేసు విషయమై సంబంధిత వ్యక్తులను గుర్తించి త్వరలోనే అరెస్ట్ చెయ్యడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. ఒక వైపు గంజాయి రవాణా ను అడ్డుకునేందుకు జిల్లా ఇంచార్జి ఎస్పీ, డీఎస్పీ ల ఆదేశాలతో ఎప్పటికప్పుడు ముమ్మరంగా వాహన తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయాని సిఐ తెలిపారు.

# పెన్షనర్లకు రివిజన్‌లో న్యాయం జరగడం లేదు

**పెన్షన్ రివిజన్ జరగకపోవడం వల్ల దేశవ్యాప్తంగా నష్టపోతున్న 10 లక్షల మంది పెన్షన్లు**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెన్షనర్ల అసోసియేషన్ అమరావతి సర్కిల్ సమావేశంలో డిమాండ్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పెరుగుతున్న జీతాలకు అనుగుణంగా పెన్షన్ రివిజన్ జరగా లని ఎస్.బి.ఐ. పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీ.డి నడాఫ్, జనరల్ సెక్రటరీ పి.ఎస్.వి.ఎస్ శర్మ పేర్కొన్నారు. బుధవారం రాజమండ్రి మోరంపూడిలో ఉన్న బి.ఆర్.కె గార్డెన్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెన్షనర్ల అసోసియేషన్ అమరావతి సర్కిల్ 5వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ పాటిల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ జీడి నడాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షనర్ల కు రివిజన్ పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ల అసోసియేషన్ తరపున 2004లో సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయడం జరిగింది అని తెలిపారు అప్పటి అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన తప్పుడు అప్పుడు పెట్టు వలన పెన్షనర్లకు న్యాయం జరగడం లేదని తెలిపారు. ఉద్యోగస్తులకు జీతాలు పెరిగినట్లే పెన్షనర్లకు కూడా రివిజన్ జరగాలని డిమాండ్ చేశారు. పెన్షన్లకు రివిజన్ పెరగకపోవడం వల్ల దేశవ్యాప్తంగా 10 లక్షల మంది నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో పనిచేసిన రిటైర్డ్ అయిన సుమారు 3 లక్షల మందికి పైగా పెన్షనర్లు రివిజన్ ఎంచకపోవడంతో చాలీచాలని ఆదాయంతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెన్షనర్లకు రివిజన్ పెంచి ఆదుకోవాలని కోరారు. ఈ సమస్య పరిష్కరం కోసం కోర్టు లో న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ7 కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్. రాధాకృష్ణ , జనరల్ సెక్రెటరీ ఎల్ చంద్రశేఖర్, జి కాశీ విశ్వనాథ్, ఎం. సునీల్, డి కృష్ణ కుమార్, కె. ఎస్. రామచంద్రరావు,రిసెప్షన్ కమిటీ చైర్మన్ డి. ఆది విష్ణుమూర్తి, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బాబాయ్ పంతులు, సి.హెచ్. వెంకటేశ్వర్లు,ప్రతినిధులు బి.జార్జి ఆంటోని, వామన మూర్తి,మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం, 12 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com



అసెంబ్లీ లాబీలో

# డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన కోనసీమ ప్రజాప్రతినిధులు

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అసెంబ్లీ లంచ్ బ్రేక్ సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అసెంబ్లీ లాబీలోని ఆయన కార్యాలయంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపడంతో పాటు నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు, దాట్ల సుబ్బరాజు, వేగుళ్ల జోగేశ్వరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా, జిల్లా డ్రైనేజీ సమస్యకు మూల కారణంగా మారిన పర్రభూముల ఆక్రమణల అంశాన్ని ప్రజాప్రతినిధులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజల మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. జిల్లాలో మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురావడానికి దోహదపడుతుందని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.



చిర్ల జగ్గరెడ్డి చంద్రబాబుపై చేసిన

# అనుచిత వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలి

## జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** లడ్డు కల్తీ పాపం వైసిపిదే వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డి హయాంలోనే సంఘటనలు చోటుచేసుకున్నాయి వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం కల్తీ ఘటన నుండి తప్పించుకోవడానికి వైసిపి నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి బాత్రూం ఫినాయిల్ తో చంద్రబాబు నోటిని కడగాలని మాట్లాడటం అభ్యంతరకరంగా ఉంది ఆయన నోటికి ఏది వస్తే అది మాట్లాడడం ద్వారా వారి నాయకుని మెప్పు పొందవచ్చు, పబ్లిసిటీ పెరగవచ్చని భావిస్తున్నారు జగ్గిరెడ్డి ముందుగా భాష మార్చుకోవాలి.వారి నోటిని శుద్ధి చేసుకోవాలి.తిరుమల లడ్డూ తయారీ పూర్తిగా సంప్రదాయాలు, శాస్త్రోక్త విధానాలు, అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో కూడుకున్నది, ఈ విషయాన్ని దేశమంతా తెలుసునని, అయినప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా కావాలనే గత ప్రభుత్వం కల్తీ ఘటనలను ప్రోత్సహించింది తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం ఎదురు దాడి చేయడం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడమే.ఇకనైనా వైసీపీ నేతలు భేషరతుగా భక్తులకు క్షమాపణ చెప్పాలి. వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గరెడ్డి చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలి అని ముత్యాల బాబ్జి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మాసాబత్తుల ఆనందరావు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రెడ్డి శ్రీనివాస్, జిల్లా టీడీపీ మీడియా కన్వీనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.



కుండలేశ్వరంలో

# మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించిన ఆర్‌డివో మాధవి

**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం,నియోజకవర్గం, కాట్రేనికోన మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కుండలేశ్వరంలో రానున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అమలాపురం ఆర్డీవో మాధవి బుధవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, స్నానాల రేవు, భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు వంటి ప్రధాన ప్రాంతాలను ఆమె సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున కుండలేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు లక్షమంది వరకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీవో మాధవి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేకంగా స్నానాల రేవు వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడంతో పాటు, పడవలను కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించిన ఆర్డీవో, ఆలయ పరిసరాలు, రేవు ప్రాంతం, అన్నదానం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛతను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. చెత్త సేకరణకు ప్రత్యేక బృందాలను నియమించి, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, వైద్య శిబిరాలు, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆమె అధికారులకు తెలిపారు. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా మహాశివరాత్రి ఉత్సవాలను జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో మాధవి స్పష్టం చేశారు.



# దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో 175 బూత్ బిజెపి కమిటీ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు గొలకోటి వెంకటేశ్వరరావు నివాసంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర యువ మోర్చా నాయకులు పాలూరి జయ ప్రకాష్ నారాయణ పాల్గొన్నారు. ముందుగా దీన్ దయాల్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయ ప్రకాష్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జనసంగ్ మరియు ప్రస్తుత బిజెపి పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు. ఆయన ప్రవచించిన ఏకాత్మ మానవతావాదం అంటే సంఘర్షణ కాదు, సమన్వయానికి మార్గదర్శకం అని ఆయన ఈ సిద్ధాంతం ద్వారా భారతీయ సంస్కృతి కి అనుగుణం అయిన రాజకీయ, ఆర్థిక విధానాలు ప్రతిపాదించారు.ఆయన ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ గా, జర్నలిస్ట్ గా మరియు పేద ప్రజల అభ్యునతి కి కృషి చేశారు అని జేపీ తెలిపారు. ఆయన మరణం మాత్రం అనుమానస్పదం అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు బమిడిపాటి లక్ష్మి నారాయణ, మండల ఉపాధ్యక్షులు బల్ల రాజు, మండల కార్యదర్శి ఇళ్ల పల్లంశెట్టి, యువ మోర్చా మండల అధ్యక్షులు వలపశెట్టి కిరణ్, రంకిరెడ్డి సందీప్, యర్ర పల్లంరాజు, కంచుస్తంభం సతీష్, గెడ్డం ప్రసాద్, వాసంశెట్టి రాజు, ధర్నాల శేఖర్, వాసంశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ హెచ్చరిక వాహనదారులకు

# అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ నుండి వెదురుమూడు వరకు ఆర్ అండ్ బి రోడ్డు వేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ భారీ వాహనాలు లారీలు. ఓఎన్జిసి వెహికల్స్. ఇతర ఇతర వాహనాలను వెదురుమూడు రోడ్డు మార్గాన వెళ్లకుండా నిలిపివేయడం జరుగుతుంది.వాహనదారు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లించడం జరిగింది. ప్రజలు ప్రయాణికులు సహకరించాలని ఎస్సై నరేష్ తెలియజేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యత

**విద్యుత్ ఉద్యోగుల పని ఒత్తిడి తగ్గించేందుకు నూతన నియామకాలు - గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థని గాడిలో పెడుతున్నాం**

## బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే, పీయుసీ ఛైర్మన్ కూన రవికుమార్ తో కలిపి మంత్రి గొట్టిపాటి సచివాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ప్రజల్లో సంతృప్త స్థాయిలు పెరిగేలా విద్యుత్ ఉద్యోగులు విధులు నిర్వహించాలని సూచించారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించేందుకు సీఎం చంద్రబాబు అనుమతితో త్వరలోనే నూతన నియామకాలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. మెడికల్ ఇన్సూరెన్స్ లిమిట్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన డిమాండ్లలో 90 శాతంపైగా పరిష్కరించామని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ట్రూ అప్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన రాష్ట్రం కూడా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న వనరులను వినియోగించుకుని రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ఏదేమైనా విద్యుత్ ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి భరోసా ఇచ్చారు. పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలను నేడు దేశంలో అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. టీడీపీ అంటేనే బీసీలు అని.., బీసీలు అంటేనే టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకీ శ్రీనివాసరావు మాట్లాడుతూ., ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పీఆర్సీ, డీఏ, ఇంక్రిమెంట్లతో పాటు విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే.అప్పారావు, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.వెంకటరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జీ.రాము, బీసీ సంఘం నేత కేశన శంకర్రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి పలువురు ఉద్యోగ సంఘ నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.




మహా శివరాత్రి సందర్భంగా

# అమలాపురం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అమలాపురం డిపో

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, వారి ప్రయాణ సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) అమలాపురం డిపో ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 13, 14, 15 తేదీలలో అమలాపురం నుంచి శ్రీశైలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ డి.ఎల్.ఎన్. శర్మ తెలిపారు. ఈ సర్వీసులు ఉదయం 9.30 గంటలకు, సాయంత్రం 5.30 గంటలకు, 6.15 గంటలకు, 6.45 గంటలకు, రాత్రి 7.00 గంటలకు బయలుదేరనున్నట్లు పేర్కొన్నారు. ఈ బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించబడిందని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందుగానే తమ సీట్లను బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15, 16 తేదీలలో కుండలేశ్వర స్వామి దర్శనార్థం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ రెండు రోజులలో ఉదయం 5.00 గంటల నుంచి రాత్రి 7.00 గంటల వరకు ప్రతి గంటకు ఒక ప్రత్యేక బస్సు సర్వీస్ నడపనున్నట్లు వెల్లడించారు. భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ ప్రత్యేక సర్వీసులను వినియోగించుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో ప్రయాణం చేయాలని అమలాపురం డిపో మేనేజర్ డి.ఎల్.ఎన్. శర్మ కోరారు.

ముగిసిన బీఏసీ..

# మార్చి 7 వరకు ఏపీ అసెంబ్లీ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశం ముగిసింది. మార్చి 7 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని.. అవసరమైతే పొడిగించాలని నిర్ణయించారు. 17 రోజులపాటు అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఈనెల 14న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 15 ఆదివారం కాగా.. మహా శివరాత్రి తర్వాత రోజు 16న సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరగనుంది. 18న ఆర్థిక మంత్రి సమాధానం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. మార్చి 1, 2, 3 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. మార్చి 6న అమరావతిలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలు ముగించాలని.. రోజూ జీరో అవర్ నిర్వహించాలని బీఏసీ భేటీలో నిర్ణయించారు. డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై 8 రోజుల పాటు చర్చ జరగనుంది. ఆరు ఆర్డినెన్స్‌లకు సభ ఆమోదం తెలపనుంది.

# ప్రోత్సాహం ఉంటే అద్భుతాలు సృష్టిస్తారు

## జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విభిన్న ప్రతిభలు కలిగి ఉంటారని, వారికి సరైన వేదిక, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే అద్భుతాలు సృష్టించగలరని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సహిత విద్యా విభాగం నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లల జిల్లాస్థాయి ఆర్ట్స్, కల్చరల్ పోటీలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ పోటీలు ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పోటీలు ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ప్రతిభను వెలికితీసే మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష లక్ష్యం ప్రతి బాలుడికి సమాన విద్యా అవకాశాలు కల్పించడం అని, సహిత విద్యా విభాగం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తే, వారికి ఉన్న రిజర్వేషన్ల ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో సామాజిక చైతన్యం పెంపొందడంతో పాటు వారి సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ అన్నారు. పోటీలలో పాల్గొనే ప్రతి విద్యార్థి విజేతేనని, గెలుపు-ఓటములు కేవలం ఫలితాలేనని, పాల్గొని ప్రతిభ ప్రదర్శించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పోటీలను ప్రారంభించారు. డీఆర్‌ఓ కే. మాధవి మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులలో అపారమైన సామర్థ్యం దాగి ఉంటుందని, వారిని అర్థం చేసుకుని ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అన్నారు. ప్రతి బాలుడికి సమాన అవకాశాలు కల్పిస్తూ సమాజంలో సమానత్వ భావన పెంపొందించాలని సూచించారు. ఈ పోటీల ద్వారా పిల్లలలో ధైర్యం, సృజనాత్మకత, ఆత్మగౌరవం పెంపొందాలని ఆకాంక్షించారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఇలాంటి ఆర్ట్స్, కల్చరల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని, కళలు వ్యక్తిత్వ వికాసానికి గొప్ప సాధనమని అధికారులు పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ జి. మమ్మీ, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# డ్వాక్రా స్త్రీనిధికి డిజిటల్ హంగులు...!

- బ్యాంకులకు ధీటుగా మహిళా సంఘాలకు సేవలు
- పుస్తకాల రాతకు, లెక్కలకు స్వస్తి
- పూర్తిగా డిజిటల్ లావాదేవీలు
- ఏఐ.ఆధారిత స్త్రీనిధి యాప్ ప్రారంభం
- రుణ దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే రుణాలు
- బయోమెట్రిక్ - పేపర్‌లెస్ విధానం
- యాప్ ద్వారానే రుణ చెల్లింపు
- ఒక్కో డ్వాక్రాకు రుణ పరిమితి రూ.8 లక్షలకు పెంపు
- 2026-27 లక్ష్యం రూ.12,000 కోట్ల రుణాలు
- బ్యాంకింగ్ సామర్థ్యం పెంపునకు 170 మంది అసిస్టెంట్ మేనేజర్ల నియామకం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (సెర్ప్)లో భాగంగా డ్వాక్రా సంఘాల కోసం ఏర్పాటు చేసిన 'స్త్రీనిధి'కి కొత్తగా డిజిటల్ హంగులు అద్దేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అస్తవ్యస్తంగా మారిన స్త్రీనిధి బ్యాంకింగ్ వ్యవహారాలను ఒక కొలిక్కి తెచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళా సమాఖ్యలకు బ్యాంకింగ్ సేవలు అందించాలని నిర్ణయించింది. పాత పద్ధతిలో అప్పులిచ్చి పుస్తకాల్లో పద్దులు రాసే విధానం నుంచి డిజిటల్ విధానంలోకి మారేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దరఖాస్తు చేసుకున్న డ్వాక్రా మహిళలకు 48 గంటల్లోనే రుణాలను అందించేలా చర్యలు తీసుకుంటూ ఉన్నారు. ఈ క్రమంలో స్త్రీనిధి బ్యాంకింగ్ సామర్థ్యం పెంచుకునేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ 170 మంది అసిస్టెంట్ మేనేజర్ల నియామక ప్రక్రియను దాదాపు పూర్తి చేసింది. దీంతో పాటు స్త్రీనిధి కార్యకలాపాల కోసం ఏఐ విధానంలో యాప్ తీసుకొచ్చారు. ఈ యాప్ ద్వారా మరింత పారదర్శకతత పెంచేందుకు పలు చర్యలు తీసుకున్నారు.

**మైక్రో ఫైనాన్స్ బారిన పడకుండా చర్యలు**

చిన్న వ్యాపారులు, పేద మహిళలు చిన్న అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్ బారిన పడకుండా స్త్రీనిధి ఆదుకుంటోంది. అధిక వడ్డీ భారం మహిళలపై పడకుండా స్త్రీనిధి సేవలను విస్తృతపరచాలని ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. అత్యవసర ఆరోగ్య సమస్యలు, పెళ్లిళ్లు, ఇతర కార్యాలకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా రెండు రోజుల్లో రుణం పొందేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఇస్తున్న రుణపరిమితిని పెంచి.. అవసరాలకు అనుగుణంగా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. బ్యాంకుల కంటే వేగంగా రుణ ప్రక్రియ పూర్తిచేసి, మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ స్థాయి అధికారిని స్త్రీనిధి ఎండీగా నియమించి, అత్యవసర రుణపరపతి కల్పిస్తున్నారు.

**170 మందిలో 97 మంది మహిళలే ...**

ఇటీవల స్త్రీనిధి ద్వారా చేపట్టిన అసిస్టెంట్ మేనేజర్ల నియామకంలో ఎక్కువ మంది గ్రామీణ పేదలకు అవకాశం కల్పించినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న వీవోఏలలో 17 మందికి పైగా అసిస్టెంట్ మేనేజర్లుగా నియమించ నున్నారు. సెర్ప్‌లో బుక్ కీపర్లుగా పనిచేస్తున్న ఐదుగురిని, బ్యాంకు కార్యకలాపాల్లో అనుభవమున్న వారిని ఈ పోస్టుల్లో నియమించ నున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పారదర్శకంగా చేపట్టిన నియామకాల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రిజర్వేషన్ల ప్రకారం మహిళలను 57 మంది నియమించాల్సి ఉంటే.. 97 మంది మహిళలు అసిస్టెంట్ మేనేజర్లుగా నియమితులు అయ్యారు. వీరందరికీ నియామకపత్రాలు అందించి, విధుల్లోకి తీసుకోనున్నారు.

**త్వరలో అందుబాటులోకి యాప్ ...**

స్త్రీనిధి కార్యకలాపాల కోసం ఏఐ ఆధారిత కొత్త యాప్‌ను వచ్చే ఏడాది నుంచి అందుబాటులోకి తీసుకు రానున్నట్లు స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు రుణాలు తిరిగి చెల్లించడం, రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం, బయోమెట్రిక్ విధానం ద్వారా పేపర్‌లెస్ ప్రక్రియకు తెరదీయ నున్నామని వివరించారు. ఇప్పటికే యాప్ వినియోగంపై వీవోఏలు శిక్షణ పొందడంతో.. రుణ ప్రక్రియ సులభతరం చేయనున్నట్లు పేర్కొన్నారు.

**స్త్రీనిధి రుణ పరపతి పెంపు ...**

స్త్రీనిధి రుణపరపతిని పెంచాలని అధికారులు భావిస్తున్నారు. గతంలో ఏడాదికి రూ. 2వేల కోట్లు అందిస్తున్న స్త్రీనిధి.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 5,700 కోట్లకు పెంచింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా సంఘాలకు రూ. 12వేల కోట్ల రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో ఒక్కో స్వయం సహాయక సంఘానికి రూ. 5 లక్షల వరకు రుణం అందిస్తున్న ఈ సంస్థ ఇప్పుడు రూ. 8 లక్షలకు పెంచింది. స్త్రీనిధి బ్యాంకింగ్ సామర్థ్యం పెంచేందుకు 170 మంది అసిస్టెంట్ మేనేజర్లను తీసుకోనున్నారు. ఇప్పటికే ఈ పోస్టుల కోసం దరఖాస్తుల ప్రక్రియ పూర్తిచేసి, త్వరలో నియామక పత్రాలు అందించేందుకు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే స్త్రీనిధి ద్వారా రుణాలు పొందేందుకు వీవోఏలు డ్వాక్రా సంఘాలకు సహాయంగా ఉన్నారు. నియోజక వర్గస్థాయిలో అసిస్టెంట్ మేనేజర్ల ద్వారా స్త్రీనిధి సేవలు విస్తృత పరచాలని నిర్ణయించారు.

### అన్నవరం ప్రసాదం కౌంటర్ గొడవలో

# పది మంది అరెస్టు



**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి దేవాలయం తొలి పావంచాల సమీపంలోని ప్రసాదం విక్రయ కేంద్రం వద్ద 8 వ తేది మధ్యాహ్నం మూడు గంటలకు జరిగిన గొడవకు బాధ్యులైన పది మంది యువకులను అన్నవరం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు అన్నవరం ఎస్సై జి.శ్రీహరిబాబు బుధవారం ఒక ప్రకటనలో మీడియాకు వివరాలను వెల్లడించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు పది మంది కుర్రాళ్ళు ప్రసాదం కౌంటర్ వద్ద క్యూ లైన్‌లో ప్రసాదం తీసుకునే క్రమంలో ఒక వ్యక్తి తోటి వ్యక్తితో వాదనకు దిగి పరస్పరం వాగ్వాదంతో అల్లరి జరిగింది. ఇది వారితో పాటు ప్రసాదం కొనుగోలు చేయడానికి అక్కడ వేచి ఉన్న మిగతా భక్తులకు తీవ్ర అసౌకర్యానికి, అశాంతికి గురి చేసింది. ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో ప్రసారమై స్వామి ఆలయం ప్రతిష్టకు భంగం కలిగించింది. ఈ విషయాన్ని గుర్తించి సకాలంలో సంఘటనా స్థలానికి అన్నవరం పోలీసులు చేరుకుంటున్నంతలోనే పోలీసులు వస్తున్నారని గ్రహించి అక్కడి నుంచి ఆ యువకులు పలాయనం చిత్తగించారు. దీంతో వారిని వెంటనే పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలను పరిశీలించి ఆ పది మందినీ అరెస్టు చేశారు. వీరిది కాకినాడ జిల్లా పెదపూడి మండలం గంద్రేడు గ్రామంగా గుర్తించారు. గొడవ చేసారు. ప్రజా శాంతికి భంగం కలిగించారు అనే అభియోగాలపై వీరిపై పోలీసులు కేసును నమోదు చేశారు. బైండోవర్ చేసిన ఈ పది మంది యువకులకూ వారి ప్రవర్తన మార్చుకోవాలని అన్నవరం పోలీసు స్టేషన్ అదనపు ఎస్సై లాలం ప్రసాద్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా ఆకతాయిలు ఈ రకంగా గొడవలు చేస్తే చట్టం నుంచి తప్పించు కోలేరని, వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని అన్నవరం ఎస్సై జి.శ్రీహరిబాబు ఒక ప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించారు.

# రైతులకు గుడ్‌న్యూస్..

### ఎకరాకు రూ.30వేలు, ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంపు!



ఏపీలోని వార్డులు, సచివాలయాల పేర్లను 'స్వర్ణ వార్డు' స్వర్ణ సచివాలయాలు'గా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో హెల్త్, ఎడ్యుకేషన్ సిటీలను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అసైన్డ్ భూములను కౌలుకు ఇచ్చేందుకు అనుమతినిచ్చారు. దీనికింద ఏడాదికి ఎకరాకు 30 వేల రూపాయల కౌలు, ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంచేలా నిర్ణయం తీసుకున్నారు.

సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో కల్తీ నెయ్యి అంశంలో సిట్ నివేదికపై మరోసారి మంత్రి మండలి చర్చించింది. ఇక ఏపీలో ¬ూ× లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు విషయంలో చీఎ×ణ×ూతో భాగస్వామ్యానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అసైన్డ్ ల్యాండ్స్ చట్ట సవరణ బిల్లుకు, తిరుపతిలో స్టేట్ డేటా సెంటర్, డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి పీపీపీ మోడల్‌లో అనుమతి ఇవ్వడంతో పాటు, రామాయపట్నం పోర్ట్ రీఫైనాన్సింగ్‌కు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

కేబినెట్ భేటీలో కీలక మార్పులు, నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని వార్డులు, సచివాలయాల పేర్లను 'స్వర్ణ వార్డు', 'స్వర్ణ సచివాలయాలు'గా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అసైన్డ్ భూములను కౌలుకు ఇచ్చేందుకు అనుమతినిచ్చారు. దీనికింద ఏడాదికి ఎకరాకు 30 వేల రూపాయల కౌలు, ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంచేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక జల జీవన్ మిషన్ కింద ఏపీకి రావాల్సిన 12 వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేసేందుకు కేంద్రం అంగీకరించిందని, ఈ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హెల్త్ సిటీ, ఎడ్యుకేషన్ సిటీలను అమరావతిలోనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి కేంద్రానికి చేసిన సూచనలకు సానుకూల స్పందన వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. శ్రీశైలం ఘటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. శ్రీశైలంలో భక్తుల రద్దీ సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై సీఎం చర్చించారు. వృద్ధులను క్యూ లైన్ల నుంచి బయటకు తెచ్చే సమయంలో జరిగిన గొడవ గురించి చంద్రబాబు స్పందించారు. శ్రీశైలంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు సీఎం. అయితే అసలు విషయం తెలియకపోవడంతో, వాళ్లను వేరే దారిలో తీసుకు వెళ్తున్నారని భక్తులు భావించారని హోం మంత్రి అనిత వివరణ ఇచ్చారు. అలాంటప్పుడు భక్తులకు తప్పుడు సంకేతాలు వెళ్లకుండా, మైక్ ద్వారా ముందే అనౌన్స్ చేసి వివరిస్తే బాగుండేదన్నారు ముఖ్యమంత్రి.

ఇక కేబినెట్ భేటీలో అజెండా అంశాలు ముగిశాక, వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. మంత్రులంతా అసెంబ్లీకి సబ్జెక్ట్‌పై ప్రిపేర్ అయి రావాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రతిపక్షం లేదు కదా అని ఏదో ఒకటి సభలో చెబుదాం అనే ధోరణి వీడాలని మంత్రులకు సూచించారు. అసెంబ్లీ ముగిశాక మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు మంత్రులు తమతమ పేషీల్లోనే ఉండి, ఎమ్మెల్యేలను కలిసి వాళ్ల సమస్యలు పరిష్కరించాలన్నారు ముఖ్యమంత్రి. సభలో మంత్రులు చెప్పే సమాధానాలు కూడా క్లుప్తంగా, అర్థమయ్యే రీతిలో చెప్పాలని సూచించారు. ఇక అమరావతిలో నిర్మాణంలో ఉన్న మంత్రులు, శాసన సభ్యుల నివాస సముదాయాలను పరిశీలించాలని సీఎం సూచించారు. గతంలో ఇదే విషయాన్ని చెప్పినా, ఎంతమంది మంత్రులు సందర్శించారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

# సంస్కరణల పథంలో ప్రభుత్వం : ఏపీ గవర్నర్



రాష్ట్రంలో పారిశ్రామికంగా ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆనవాయితీ ప్రకారం.. తొలిరోజు గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసింది? భవిష్యత్తులో ఏం చేయనుంది? అనే కీలక విషయాలను ఆయన ప్రస్తావించారు. సుదీర్ఘంగా సాగిన గవర్నర్ ప్రసంగంలో అనేక ఆసక్తికర అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా సంస్కరణలను ప్రస్తావించారు. తమ ప్రభుత్వం సంస్కరణల పథంలో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు.

**టెక్నాలజీకి పెద్దపీట**

పరిపాలనా సంస్కరణలు తీసుకువచ్చి టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం సులభరీతిలో సేవలు అందిస్తోం దని గవర్నర్ పేర్కొన్నారు. అలాగే డేటా ఆధారిత నిర్ణయాలను తీసుకుని వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విశాఖ గూగుల్ డేటా ద్వారా లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయని.. చెప్పారు. ఇది ఏపీకి గేమ్ ఛేంజర్‌కానుందన్నారు. టెక్నాలజీలో భాగంగా అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ల వ్యవస్థను ఏర్పాటు చేశామని.. ఇక్కడ నుంచే వివిధ దేశాలకు కంప్యూటర్లు ఎగుమతి అవుతాయన్నారు. పారిశ్రామికంగా.. రాష్ట్రంలో పారిశ్రామికంగా ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువపారిశ్రామిక వేత్తలు దీనిని అందిపుచ్చుకునేలా ప్రోత్సాహన్ని అందిస్తున్నామన్నారు. ప్రజలకు పాలనను మరింత దగ్గర చేసేందుకు 26 జిల్లాలను 28కి ప్రభుత్వం పెంచామని తెలిపారు. భూములు పదిలం! భూమి రికార్డులను డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా భద్రపరచటంతో పాటు సర్వే ప్రక్రియను పటిష్టంగా నిర్వహిస్తున్నామని.. తద్వారా భూములు పదిలంగా ఉంటాయని గవర్నర్ తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయటంతో పాటు 22 ఏ కింద పెట్టిన భూములను ప్రభుత్వం సమీక్షిస్తోందన్నారు. స్వ చ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపట్టినట్టు వివరించారు. గత పాలకులు వదిలి వెళ్లిన చెత్తను తొలగించి సర్క్యులర్ ఎకానమీని కూడా ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. మన మిత్ర వాట్సప్ ద్వారా ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలను దగ్గర చేశామన్నారు. 14 ఏళ్ల వయసు లోపు వారికి సామాజిక మాధ్యమాల వినియోగంపై నియంత్రణ విధించేలా చట్టం చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఆర్థిక ఒత్తిళ్లు, బాధ్యతలూ ఉన్నా క్రమశిక్షణతో ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నామని తెలిపారు. 2025-26 అంచనాల ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీ రూ.17.62 లక్షల కోట్లకు పెరిగిందన్న గవర్నర్... తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు చేరిందని.. ఇది ప్రజల ఆర్థిక పురోగతిని తేటతెల్లం చేస్తోందని వివరించారు. జలాలపై రాజీలేదు.. నల్లమల సాగర్‌తో సీమ సస్యశ్యామలం: ఏపీ నీటి విషయంలో ఎలాంటి రీజీ ఉండదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాదు.. పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టును ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేస్తామని, తద్వారా రాయల సీమ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలిరోజు.. ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ అబ్దుల్ నజీర్.. జలాలపై కీలక ప్రసంగం చేశారు. రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థకు పోలవరం ప్రాజెక్టు వెన్నెముకగా గవర్నర్ పేర్కొన్నారు. 2027, జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉందన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా ప్రభుత్వం నీరు అందిస్తోందన్నారు. నల్లమల సాగర్ -- నదుల అనుసంధానం ద్వారా పోలవరం నుంచి గోదావరి వరద జలాలను తరలించాలని ప్రభుత్వం సంకల్పించిందని.. ఈ విషయంలో రాజీ పడబోదన్నారు. అలాగే.. వంశధార నుంచి దక్షిణ భారత్‌లోని నదీ వ్యవస్థలను అనుసంధానించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోందని గవర్నర్ వివరించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల ఏర్పాటు, యాత్రీకులకు వసతి, రవాణా వంటి ఏర్పాట్ల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించినట్టు గవర్నర్ వివరించారు. పోర్టు ఆధారిత సేవలు విస్తృతం! విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రాలుగా రీజియన్లు ఏర్పాటు చేయనున్నట్టు గవర్నర్ వివరించారు. కేం ద్ర బడ్జెట్‌లో ప్రకటించిన సిటీ ఎకనామిక్ రీజియన్లు రాష్ట్రానికి ఎంతగానో దోహదపడనున్నాయన్నారు. విజయవాడ, గుంటూరు, అమరావతిల మధ్య రాజధాని నిర్మాణంతో లాజిస్టిక్స్, ప్రముఖ సంస్థల ఏర్పాటు, ఇతర ఆర్థిక లావాదేవీలతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ మూడు ప్రాంతాలు టైర్ 2 నగర సమూహంగా ఎదుగుతున్నాయని వివరించారు. పోర్టు ఆధారిత అభివృద్ధి, ఆక్వా కల్చర్ , తీరప్రాంత సుస్థిరాభివృద్ధి, రాయలసీమలో ఉద్యాన పంటలు, గిరిజన ప్రాంతాల్లో విలువ ఆధారిత అభివృద్ధిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని గవర్నర్ తెలిపారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ఉండేలా చట్టబద్దత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం కూడా ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైల్ వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం 25కు పైగా కొత్త పాలసీలను ప్రకటించి రాష్ట్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రాంతీయఅసమాతనలు తగ్గిస్తాం ప్రాంతీయ సమానతలు తగ్గించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్టు గవర్నర్ నజీర్ వివరించా రు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పోర్టులు, రోడ్లు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపా యాలు, పరిశ్రమల పెట్టుబడులతో ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడుల్లో వేగం, మౌలిక వసతుల అభివృద్ధి వంటివి ఆర్థిక కార్యలాపాలకు దోహద పడుతున్నాయని గవర్నర్ వివరించారు. స్పేస్ సిటీ, ఏరోస్పేస్ సిటీ , ఎలక్ట్రానిక్ సిటీ, డ్రోన్ సిటీ , క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ సిటి, సెమీ కండక్టర్ ఎకో సిస్టం లాంటివి ఏపీ అభివృద్ధికి కీలకం అవుతాయన్నారు.



# నగరంలో వేగంగా అభివృద్ధి పనులు

## 46వ డివిజన్‌లో అభివృద్ధి పనులు పరిశీలనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 46వ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో జరుగు తున్న అభివృద్ధి పనులను స్థానిక టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. ఈ ప్రాంతం అంతా చిన్న చిన్న రోడ్లు కలిగి ఉంటుందని, అయినా కానీ ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అవసరమైన మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుం దన్నారు. వైకాపా వారు అధికారంలో ఉన్న సమయంలో కేవలం జె ఎన్ రోడ్డు, ఏవి అప్పారావు రోడ్డు ఇలా ప్రధాన రోడ్లు మాత్రమే చూసుకుని పనులు చేశారని, కానీ చిన్న చిన్న రోడ్లు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నివ సించే ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే అసలైన అభివృద్ధి అన్నారు. గత పాలకులు ప్రచారం కోసం పనులు చేస్తే తాము ప్రజా అవసరాలు గుర్తించి ఆ మేరకు అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందన్నారు. అభివృద్దే ప్రధాన ధ్యేయంగా తమ కూటమి పాలన సాగుతోందన్నారు. గతంలో వైసిపి తరుపున ఎంపీగా నెగ్గిన వ్యక్తి తన సొంతవార్డులో ఉన్న వీరేశలిం గం గృహం గురించి పట్టించుకోక పోవడం శోచనీయమని ఎమ్మెల్యే వాసు ఆయన విమర్శించారు. ఎంతసేపు నేను లేని రాజమండ్రి అని చెప్పుకోవడం తప్ప ఏముందని ఆయన ఎద్దేవా చేసారు. అతను లేని రాజమండ్రికి ఖేల్ ఇండియా నుంచి స్టేడియం కి రూ. 14 కోట్ల నిధులు వచ్చాయి, రివర్ ఫ్రెంట్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ 20 నెలల్లో రూ.280 కోట్ల అభి వృద్ధి పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. వీరేశలింగం జన్మగృహానికి ఎంపీ పురందేశ్వరి రూ. 50 లక్షలు ఎంపీ లాడ్స్ నుంచి కేటాయించగా, మరో రూ. 50 లక్షల నిధులు కూడా జోడించి మరమ్మత్తులు చేస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఆదిలోనే చూసుకుని ఉంటే ఇంతపెద్ద పనిపడేది కాదన్నారు. పోలవరంలో చేసిన తప్పే అన్నిచోట్లా చేసుకుంటూ వచ్చారని ఆయన విమర్శించారు. ఇవన్నీ ఎందుకంటే వైసిపి వాళ్ళ విధ్వంసకర పనులు, కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు తెలియాలని చెబుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ధవళేశ్వరం వైకాపా గ్రామ నాయకులతో చెల్లుబోయిన సమావేశం



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రూరల్ నియోజకవర్గం బొమ్మూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం ధవలేశ్వరం గ్రామ నాయకులతో నియోజకవర్గం కో-ఆర్డినేటర్, జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అధ్యక్ష తన సమావేశం నిర్వహించడం జరిగింది. ధవలేశ్వరం గ్రామ పరిధిలో ఉన్నటు వంటి పలు సచివాలయాలకు నూతన కమిటీలను నిర్మాణం కోసం సమా వేశం జరిగిందనీ, పార్టీని మరింత బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో బలంగా తయారు చేయడానికి రూపకల్పన చేసే చేయడం కోసం ప్రతి గ్రామంలో నాయకులతో సమావేశాలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుం దని, గ్రామాల వారీగా కొత్త నాయ కత్వాన్ని పెంచుతూ పార్టీని మరింత బలోపేతం చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఇదొక అవకాశం అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా 2029 ఎన్నికల గెలుపే మన లక్ష్యంగా పనిచేయాలని గతంలో పార్టీ కోసం చాలా మంది కార్యకర్తలు చాలా త్యాగాలు చేశారని, ఎన్ని కష్టనష్టాలు పడ్డకూడా పార్టీని విడువక అంటి పెటుకునే ఉన్నారని, పడిన కష్టాలను పక్కన పెట్టి పార్టీ కోసం మళ్లీ తమ వంతుగా కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని, జగనన్నకు సైన్యంగా మనమంత కథం తొక్కలని, మీ కర్తవ్యాన్ని మీరు చాటి చూపాల్సిన సమయం ఇదేనని,మన ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఈసారి ప్రతి కార్యకర్తకు అండగా నేనున్నా అంటూ భరోసా ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తిత్వం కలిగిన వాడే మన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి దేవా, ఒంటెద్దు కృష్ణ, సత్యం రమణ,చోల్లంగి సత్యగిరి, మెండా రాజేష్,దేవులపల్లి సరిత రాణి, కళ్యాణి రెడ్డి, పందిళ్ల భాను ప్రసాద్, పసుపులేటి దేవి, చప్పిడి జ్యోతి, మోర్తా పవన్ మూర్తి,షట్టర్ బాషా, మస్తాన్ బేగ్, గూటం రాజు, నంబూరి రవి, ముత్యాల పోసి కుమార్, ముత్యాల జాన్, కరుకు ఇమ్మానియేల్, పేపకాయల చంటి, గునిపే అశోక్, బొడ్డేటి శివాజీ, దాసరి ధర్మ, పట్టపగలు వెంకట లక్ష్మి, బొడ్డు శ్రీను, పుట్టా పరేష్, ఏలూరి కుమార్, విప్పర్తి కుమార్, మేరప రమేష్, దిండి నాగేంద్ర, కొత్తపల్లి శివ, తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్రంలో మూడవ ప్రత్యామ్నాయ పార్టీగా బీసీవై పార్టీ


## బీసీ సింహగర్జనను జయప్రదం చెయ్యాలి - బీసీ సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ



**రాజమహేంద్రరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనెల 22న విజయవాడలో స్థానిక నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా పూలే మరియు అంబెద్కర్ ప్రాంగణంలో భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ సింహగర్జనను జయప్రదం చెయ్యాలని భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ నాయకులు పలువురు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గోదావరి గట్టున గల జ్యోతిరావుపూలే కాంస్య విగ్రహం వద్ద భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ రాజమహేంద్రవరం నగర కన్వీనర్ వనుము శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు అత్తిలి రాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు ఈనెల 22న విజయవాడ కేంద్రంగా మంగళగిరిలో స్థానిక నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా పూలే మరియు అంబెద్కర్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బీసీ సింహగర్జనను బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం ఒక్క రాజకీయ ప్రదర్శగా కాకుండా చట్ట, శాశన సభల్లో, పార్లమెంట్లోలో కూడా బీసీల బల ప్రదర్శన నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న టీడీపీ, వైసీపీ పార్టీలకు ఈ సింహగర్జన మూడవ ప్రత్యాన్మయ పార్టీగా రాష్ట్రంలో నిలుస్తుందన్నారు. రాజకీయ వెనుకబాటు కారణంగా బీసీలు సామాజిక, ఆర్థిక వెనుకబాటుకు గురుకావాల్సి వస్తుందన్నారు. బీసీవై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబరు తొర్లపాటి సీతల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు అవగాహన మరియు బల ప్రదర్శనకు తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలన్నారు. బీసీవై పార్టీ రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ ఆర్ నాగేశ్వరి శ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కుల సంఘాలు, బహుజన పార్టీల ప్రజలు అందరూ హాజరుకావా లన్నారు. రాజకీయ అధికారం, సామాజిక వర్గానికి సంబందించింది కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించి సుస్థిరత తీసుకురావాలన్న ఎజెండాతో ఈ బీసీ సింహగర్జన నిర్వహిస్తున్నామన్నారు. ఈ సింహగర్జనలో బీసీలకు రక్షణ చట్టాలు కల్పించుకోవడం, బీసీ కుల గణన కచ్చితంగా జరగాలనే నినాదంతోపాటు బీసీల కులగణన ప్రకారం చట్ట సభల్లోను, సామాజిక, ఆర్థికంగా బీసీలకు 44శాతం రిజర్వేషన్ కావాలనే నినాదంతో ముందుకు వెళ్ళుతున్నామన్నారు. నూతన రాజకీయ చరిత్రను సృష్టించి ప్రజల కష్టాలను ప్రారద్రోలే దిశగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై జయప్రదం చెయ్యాలన్నారు. బీసీవై పార్టీ రాష్ట్ర కన్వీనర్ మారిశెట్టి సూరిబాబు మాట్లాడుతూ ఆదిపత్య కులాలు బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారేతప్ప బీసీలకు న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. బీసీల సత్తాను ఆదిపత్య కులాల బీసీవై పార్టీ ఆద్వర్యంలో జరగబోవు మహాసభను విజయవంతం చెయ్యాలన్నారు. బిసివై) పార్టీ రాజమహేంద్రవరం నగర కన్వీనర్ వనుము శ్రీనివాస్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న సింహగర్జనకు ప్రజలందరూ స్వచ్ఛందంగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో. తూర్పుగోదావరి జిల్లా యూత్ కన్వీనర్ నీలపాల సాయి మణికంఠ, యాత్ర కో-కన్వీనర్ జె. లక్షణ్, గోపాలపురం నియోజకవర్గ కన్వీనర్ నాచు ప్రభాకర్, నిడదవోలు కో-కన్వీనర్ రాచూరి వందు, ఉండ్రాజవరం మండల కో-కన్వీనర్ తాళం రాకేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు పాటకు ఆర్తి, కీర్తి, స్ఫూర్తి ఘంటసాల

## - ఘంటసాల వెంకటేశ్వరరావు ఏభైమూడో వర్ధంతి నివాళి



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గానగంధర్వులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు ఏభైమూడో వర్ధంతి గోదావరి కల్చరల్ అసోసియేషన్, రాకా అసోసియేషన్ ఆద్వర్యంలో ధవలేశ్వరం ఘంటసాల విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. రాకా కార్యదర్శి, గాయకులు జి.వి. రమణ మాట్లాడుతూ తెలుగు పాటకు ఆర్తి, కీర్తి ఘంటసాల, అద్వితీయమైన గాత్రంతో ఎంతటి కటినతరమైన గీతాలను అలవోకగా ఆలపించి చరిత్ర సృష్టించారని, పోయి నోళ్ళందరూ మంచోళ్ళు ఉన్నోళ్ళు పోయినోళ్ళ తీపి గురుతులు అన్నారు, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ ఘంటసాల గతించి అర్ధశతాబ్దం దాటినా నేటికి స్మరిస్తున్నామంటే ఆయన ఘనత మరో శతాబ్దం కాదు ఎన్ని శతాబ్దాలైనా తెలుగు వారు మరువలేని మహో న్నతుడుగా కొనియాడారు,మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీర్ మదర్షాఅలి మాట్లాడుతూ ఘంటసాల గానంతో తెలుగు సినిమాలు విజయోత్సవాలు జరుపుకున్నాయన్నారు, భమిడిపాటి రామక్రిష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతీ రోజూ ఘంటసాల ఆలపించిన భగవద్గీత వినని తెలుగు వారుండరని తెలియజేశారు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ సబ్బెళ్ళ సూరిబాబు మాట్లాడుతూ ఘంటసాల తెలుగు వారు కావడం మన అద్రుష్టం, ఆయన మరి కొంతకాలం జీవించి ఉంటే భగవద్గీత వంటి ఆణిముత్యాల మరిన్ని వెలువడేవన్నారు, సూరపరెడ్డి తాతారావు, తిరుమల క్రిష్ణ మోహన్, శేషుకుమార్, ముదెడ్ల రమేష్, గాదిరాజు రామరాజు, అప్పన నాగభూషణం, అశోక్ బాబు, కాదంబరి సూర్యనారాయణ, యర్రా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు, ముందుగా ఘంటసాల విగ్రహానికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలి

## - ఆదిత్య డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ అవగాహన సదస్సు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఉదయం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ నందు ఆదిత్య డిగ్రీ కళాశాల లో నగర ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నబి అధ్యక్షతన ట్రాఫిక్ నియ మాల మీద అవగాహన సదస్సు జరిగింది. మహా శివ రాత్రి ఉత్సవాలకు కోటిలిం గాల రేవు, పుష్కర ఘాట్లో వాలంటీర్లను దైవసేవకు నియ మిస్తారు అనే విషయం తెలుసుకోవడానికి కూడా వారు రావడం జరిగింది. ఈ కార్యక్ర మంలో శిరస్త్రాణం ధరించాలని, ఇటీవల రైల్ కం రోడ్డు బ్రిడ్జి పైన ఒక వాహనంపై ఇద్దరూ మరొక వాహనంపై ఇద్దరు వెళుతుంటే ప్రమాదం జరిగిందని, శిరస్త్రాణం ధరించకపోవడం వల్ల వారు ముగ్గురు చనిపోయారనీ, ధరించిన ఒక్కడూ బ్రతికారని ఇన్స్పెక్టర్ నబీ చెప్పడం జరిగింది. ట్రాఫిక్ నియమాలు పాటించడమే కాకుండా, తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చునో తెలియజేశారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన సి.ఐ.ఎస్.టెక్నాలజీ క్యాంపస్ డ్రైవ్‌లో 112 మంది డిగ్రీ విద్యార్థులకు తన చేతుల మీదుగా ఉద్యోగాలకు నియామక పత్రాలను అందజేసి విద్యార్థులకు అభినందనలు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలని, నెల రోజులుగా 37వ రహదారి అవగాహన ఉత్సవాల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల ల ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ల సహకారంతో రోడ్డుమీద వెళ్లే ప్రతి వారికి అవగాహన కలిగించామని వారు ఈ సందర్భంగా చెప్పారు. దసరా మహాశివరాత్రి సందర్భాలలో ఎన్నో ఏళ్లుగా తమ కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఈ సేవలో పాల్గొంటున్నారని కార్యక్రమంలో డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు చెప్పారు. పలు కార్యక్రమాలు సమాజ సేవ కోసం చేస్తున్న డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావును తదితర ప్రోగ్రాం ఆఫీసర్లను రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ అభినందించారు.

# కుంగ్ ఫూ పోటీలలో రాజమండ్రి క్రీడాకారుల ప్రతిభ



**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరానికి చెందిన ఎస్ఎం కుంగ్ ఫూ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఆదివారం 5వ అంతర్జాతీయ ఓపెన్ అల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే టైక్వాండో పోటీలను హైదరాబాద్ ఎల్బీనగర్ ఆర్గనైజర్ బై మాస్టర్ పీవీ శ్రీరాములు పర్యవేక్షణలో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చెందిన వారు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా సినీ హీరో గ్రేట్ భానుచందర్ హాజరయ్యారు. ఈ పోటీలకు 23 రాష్ట్రాలు, 5 దేశాలు నుంచి ఈ పోటీలలో 4500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాజమండ్రికి చెందిన ఎస్ ఎం కుంగ్ ఫూ విద్యార్థులు విజయదుంధుబి మోగించారు. సామ్లీనా సనా 2 బంగారు పతకాలు సాధించింది. 6వ తరగతి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లో చదువుతుంది. మాస్టర్ నాగరాజు,మాస్టర్ కర్షిత వారి శిక్షణతో ఈ మెడల్స్ సాధించడం జరిగింది. ఈ విజయం పిల్లలదే కాదని వాళ్ళని ప్రోత్సహించి పంపించిన ప్రతి ఒక్క తల్లిదండ్రులది అలాగే పిల్లలతో వచ్చిన ప్రతి ఒక్క తలిదండ్రులదని అని ఎస్ ఎన్ కుంగ్ ఫు అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఎం నాగరాజు తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ పోటీలకు ప్రోత్సహించకపోతే ఇంత విజయం తమకు దక్కేది కాదని ఉండదని మాస్టర్ తెలిపారు. ఈ పోటీలలో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను విద్యార్థులు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. సాకేత్, ఆషి, సన, నిహంత్, మానస్, శరణ్య, సోనిత, జెస్సికా, నిహాల్, మౌనేష్, శ్రీకర్ గోల్డ్ మెడల్స్ సాధించారు. జాహ్నవి,హాసిని,హేమ సుధ,జగతి,నోషిత సిల్వర్ మెడల్స్ సాధించారు.

# బెస్ట్ కోచ్ అవార్డు అందుకున్న కోచ్ కెల్లా రాము



**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి నగరానికి దానవాయిపేట గాంధీ పార్క్ స్కేటింగ్ కోచ్ కెల్లా రాము ప్రతిష్టాత్మకమైన నేషనల్ స్థాయిలో 3 సార్లు బెస్ట్ కోచ్ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా క్రీడారంగంలో విశేష సేవలందించిన కోచులలో ఆయనకు ఈ గౌరవం లభించడం రాజమండ్రి ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. గత అనేక సంవత్సరాలుగా స్కేటింగ్ క్రీడాభివృద్ధికి అంకిత భావంతో సేవలను అందిస్తూ వందలాది విద్యార్థులను జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకు సొంతం కెల్లా రాము కోచ్ గారు విజయం రాజమండ్రి యువతకు ప్రేరణగా నిలుస్తుందని భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దుతారని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాభిమానులు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు ముఖ్య అతిథులు ఏపీ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.సుధాకర్ రెడ్డి, సంఘ ప్రధాన కార్యదర్శి పి థామస్, సంఘ ఉపాధ్యక్షులు బచ్చు మురళీకృష్ణ, కే.గంగాధర్, కోశాధికారి అనిల్ పాల్. విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర కృష్ణా, జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు జె.దుర్గా ప్రసాద్, డి.శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సెక్రెటరీ దొర్ర స్వామి, జాయింట్ సెక్రెటరీ కాశీ విశ్వనాథ్ అభినందనలు తెలిపారు.

# ఇంటి పనివారుల సంక్షేమం, అభివృద్ధికి స్వర్ణాంధ్ర కృషి

## స్వర్ణాంధ్ర మరొక కొత్త సేవా కార్యక్రమానికి శ్రీకారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇళ్లల్లో పనిచేసే కార్మికులను గౌరవంగా చూడాలని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఇంటి యజమానులను కోరారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంగణంలో జరిగిన ఇంటిపని వారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కుటుంబ సమస్యలతోనూ, అధిక ఇబ్బందుల వల్ల పేదరికం తోను అనేకమంది మహిళలు ఇంటి పనివారుగా మారుతున్నారని వారికి కనీస హక్కులు చట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి పని చేసే చోట భద్రత కనీస హక్కులు కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇంటి పని వారి జీవితంలో మార్పునిస్తుందని రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు .గత ఆరు సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఇంటి పని వారుల సమావేశాలు ఏర్పాటు చేసి వారికి వారిపని పట్ల అవగాహన కల్పించడం, యజమానులతో సత్సంబంధాలు, నమ్మకం పోగు చేసుకోవడం, ఆరోగ్య సమస్యల మీద వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి నగరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 125 మంది ఇంటి పని వారులకు మనిషికి వంద రూపాయలు నగదు చీరల తోపాటు పండ్లు కాస్మెటిక్స్ బహుకరించి ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసి వారిని సత్కరించారు. బాధ్యతగా పనిచేయాలని ఎలాంటి సమస్య ఉన్న ఇంటి పని వారు సహాయం కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థ పని చేస్తుందని రాంబాబు వారికి భరోసా కల్పించారు. ఇంటి పని వారు లలో అనేకమంది భర్తలు తాగుబోతులవ్వడం సరైన సంపాదన లేక పేదరికం వల్ల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉన్నాయని వారు ఆవేదన వెలిబుచ్చారు వారికి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందని రాంబాబు వారిని ఓదార్చారు వీరిలో యుక్త వయసులో ఉన్న మహిళల దగ్గర నుండి వృద్ధాప్యంలో ఉన్న మహిళలు కూడా పనిచేయడం ఆందోళన కలిగించే అంశంగా రాంబాబు ప్రస్తావించారు. ఇంటి పని వారి కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని రాంబాబు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వినియోగంపై కూడా రాంబాబు వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ మేనేజర్ హరికృష్ణ, మీరా కుమారి, గంగాధర్, దివ్య, సింధు, వీరస్వామి గణేష్ తదితరులు సహకరించారు.



## కళ్ళతోనే కవ్విస్తున్న మడోన్నా సెబాస్టియన్..

### ఫిదా అవుతున్న కుర్రకారు

మలయాళ ఇండస్ట్రీ నుంచి టాలీవుడ్ కు ఎంతో మంది అందాల తారలు ఎంట్రీ ఇచ్చారు. వారిలో మడోన్నా సెబాస్టియన్ ఒకరు. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య నటించిన ప్రేమమ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ వయ్యారి. తొలి సినిమాతోనే తన క్యూట్ నెస్ తో కుర్రాళ్ల గుండెల్లో బాణాలు గుచ్చింది. ఆతర్వాత తెలుగులో పెద్దగా కనిపించలేదు. కానీ మలయాళంలో తమిళ్ లో క్రేజీ ఆఫర్స్ అందుకుంది ఈ చిన్నది. ప్రేమమ్ సినిమా తర్వాత చాలా కాలానికి నాని సినిమాలో కనిపించింది. నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో కీలక పాత్రలో నటించింది. ఈ సినిమాలో ఆమె కనిపించింది కొంతసేపే అయినప్పటికీ తన నటనతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో మరో సినిమా చేయలేదు ఈ అందాల భామ. కాగా సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే ఈ భామ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా రకరకాల ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది. ఓ వైపు గ్లామర్ గా కనిపిస్తూనే మరో వైపు పద్ధతిగా చీరకట్టులో మెరుస్తుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు నెట్టింట మంచి క్రేజ్ ఉంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. అంతే కాదు ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తూ సందడి చేస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

ఎంబీబీఎస్ కంప్లీట్ చేసిన ముద్దుగుమ్మ..

## ఇప్పుడు ఇక డాక్టర్ శ్రీలీల..



అతి తక్కువ సమయంలోనే తెలుగు సినిమా ప్రపంచంలో తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది హీరోయిన్ శ్రీలీల. పెళ్లి సందడి అంటూ తెలుగు తెరకు పరిచయమై ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ డాక్టర్ శ్రీలీల. తాజాగా వైద్య పట్టా అందుకున్న ఫోటోస్ షేర్ చేసింది ఈ వయ్యారి. టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో శ్రీలీల ఒకరు. పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ జోడిగా ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా ఆమెకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయి. సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయినా ఆఫర్స్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే శివకార్తికేయన్ సరసన పరాశక్తి సినిమాతో తమిళ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఈ మూవీ నిరాశ పరిచింది. తాజాగా ధనుష్ నటిస్తున్న కొత్త సినిమాలో ఛాన్స్ కొట్టేసింది శ్రీలీల. ఇందులో సాయి పల్లవి సైతం నటిస్తుంది. ఇదిలా ఉంటే.. హీరోయిన్ శ్రీలీల కాస్త డాక్టర్ శ్రీలీల అయ్యింది. తాజాగా శ్రీలీల వైద్య పట్టా అందుకుంది. ఓవైపు సినిమాలు చేస్తూనే అటు ఎంబీబీఎస్ కంప్లీట్ చేసింది శ్రీలీల. ఆమె తల్లి గైనకాలజిస్ట్ కావడంతో చిన్నప్పటి నుంచే వైద్య రంగంపై ఆసక్తి పెంచుకుంది. సినిమాల షూటింగ్స్ లో పాల్గొంటూనే అటు వైద్య విద్యను పూర్తి చేసింది. 2023లో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ కంప్లీట్ చేసుకున్న ఆమె.. తాజాగా కాన్వోకేషన్ వేడుకలో డిగ్రీ పట్టాను అందుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోస్, ఫోటోస్ ఇప్పుడు వైరల్ గా మారాయి. దీంతో ఆమె సినీప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శ్రీలీల ఇంట్లో ఆమె తల్లితోపాటు అన్నయ్య కూడా డాక్టర్ అని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు కోలీవుడ్ లో ధనుష్, సాయి పల్లవి జంటగా నటిస్తున్న కొత్త ప్రాజెక్టులో నటిస్తుంది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటిస్తుంది.

క్రీడా వాయిస్

## హర్భజన్ సింగ్ సెటైర్లు మామూలుగా లేవుగా..

పాకిస్థాన్‌కి మాడు పగిలే కౌంటర్



టీ20 వరల్డ్ కప్ 2026లో ఫిబ్రవరి 15న జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై నెలకొన్న హైడ్రామా ముగిసింది. మొదట ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని భీష్మించుకు కూర్చున్న పాకిస్థాన్, చివరి నిమిషంలో యూ-టర్న్ తీసుకుంది. ఈ నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, సౌరవ్ గంగూలీ, మదన్ లాల్ వంటి ప్రముఖులు తమదైన శైలిలో స్పందించారు. టీ20 వరల్డ్ కప్ 2026లో ఫిబ్రవరి 15న జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై నెలకొన్న హైడ్రామా ముగిసింది. మొదట ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని భీష్మించుకు కూర్చున్న పాకిస్థాన్, చివరి నిమిషంలో యూ-టర్న్ తీసుకుంది. ఈ నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, సౌరవ్ గంగూలీ, మదన్ లాల్ వంటి ప్రముఖులు తమదైన శైలిలో స్పందించారు. పాక్ వెనక్కి తగ్గడానికి ప్రధాన కారణం డబ్బు, ఐసీసీ జరిమానాల భయమేనని వారు విశ్లేషిస్తున్నారు.

**డబ్బు కోసమే పాక్ దిగివచ్చింది: హర్భజన్ సింగ్**

టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ పాకిస్థాన్ నిర్ణయాన్ని తీవ్రంగా ఎద్దేవా చేశారు. "భారత్ లేకపోయినా ఈ టోర్నీ సాగుతుంది కానీ, భారత్ లేకపోతే ఏదీ జరగదు అన్న నిజాన్ని పాకిస్థాన్ ఆలస్యంగా గుర్తించింది. బంగ్లాదేశ్‌కు మద్దతు ఇస్తున్నామని, భారత్‌తో ఆడబోమని గొప్పలు చెప్పుకున్నారు. కానీ ఈ మ్యాచ్ ఆడకపోతే వచ్చే ఆర్థిక నష్టం, ఐసీసీ విధించే జరిమానాలు, భవిష్యత్తులో టోర్నీల ఆతిథ్య హక్కులు కోల్పోతామనే భయం వారిని ఉక్కిరిబిక్కిరి చేశాయి. అందుకే ఇప్పుడు గత్యంతరం లేక దారిలోకి వచ్చారు" అని భజ్జీ ఎఎన్ఐతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

**క్రీడలు వేరు, రాజకీయం వేరు: సౌరవ్ గంగూలీ**

మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. క్రీడలను, రాజకీయాన్ని విడివిడిగా చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత్-పాక్ మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్సాహాన్నిస్తాయి. గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ నుంచి సరైన పోటీ లేకపోయినా, ఈ మ్యాచ్ జరగడం మంచి పరిణామం. టీమిండియా ప్రస్తుతం చాలా బలంగా ఉంది, వారిని ఓడించడం పాకిస్థాన్‌కు అంత సులభం కాదు" అని గంగూలీ వ్యాఖ్యానించారు.

**డ్రామా ఆడుతున్నారు: అతుల్ వాసన్**

మరో మాజీ క్రికెటర్ అతుల్ వాసన్ పాక్ తీరును డ్రామాగా అభివర్ణించారు. "ఒకసారి ఆడమంటారు, మరోసారి కోపం అంటారు. ఇలాంటి వింత చేష్టల వల్ల పాక్ ఆటగాళ్ల మనోధైర్యం దెబ్బతింటుంది. ఐసీసీ మీద కోపం ఉంటే టోర్నీ మొత్తాన్నే బహిష్కరించాలి కానీ, కేవలం భారత్ మ్యాచ్‌ను ఇష్యూ చేయడం ఏంటి?" అని ఆయన ప్రశ్నించారు. అలాగే, 1983 వరల్డ్ కప్ హీరో మదన్ లాల్ మాట్లాడుతూ.. ఈ మ్యాచ్ జరగకపోతే టోర్నీ కళ తప్పుతుందని, శ్రీలంక, బంగ్లాదేశ్ ఒత్తిడి వల్ల పాక్ వెనక్కి తగ్గడం శుభపరిణామమని అన్నారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను బీసీసీఐ స్క్వాడ్ నుంచి తొలగించగా, భద్రతా కారణాల దృష్ట్యా తమ మ్యాచ్‌లను భారత్ వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరింది. ఐసీసీ దీనిని తిరస్కరించడంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను చేర్చారు. దీనికి నిరసనగా పాకిస్థాన్ మొదట భారత్ మ్యాచ్‌ను బహిష్కరించాలని చూసింది. అయితే, శ్రీలంక అధ్యక్షుడు, ఐసీసీ అధికారులతో చర్చల అనంతరం, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తన జట్టును ఫిబ్రవరి 15న కొలంబోలో ఆడాలని ఆదేశించారు.

## మళ్ళీ మనమే ఛాంపియన్స్..

96 శాతం మంది ఇండియాకే ఓటేస్తున్నారు




టీ20 వరల్డ్ కప్ 2026 వేదికగా సాగుతున్న ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ తన జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో అమెరికాపై సాధించిన ఘనవిజయంతో టీమిండియా ఫామ్‌ను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో క్రికెట్ విశ్లేషకులు, మాజీ దిగ్గజాలు భారత్ విజయావకాశాలపై సంచలన అంచనాలు వేస్తున్నారు. దాదాపు 96 శాతం మంది నిపుణులు ఈసారి కూడా కప్పు భారత్‌దేనని గంటాపథంగా చెబుతున్నారు. జియోస్టార్ బ్రాడ్‌కాస్టర్లకు చెందిన 46 మంది క్రికెట్ నిపుణులు ఈ టోర్నీపై తమ అంచనాలను వెల్లడించారు. వీరిలో 96 శాతం మంది భారత్ కచ్చితంగా ఫైనల్ చేరుతుందని, టైటిల్ నెగ్గుతుందని జోస్యం చెప్పారు. 2007 వరల్డ్ కప్ హీరోలు ఇర్ఫాన్ పఠాన్, పీయూష్ చావ్లాతో పాటు అనిల్ కుంబ్లే, సబా కరీం, యుజ్వేంద్ర చాహల్ వంటి దిగ్గజాలు భారత్ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. గత మూడు ఐసీసీ ఈవెంట్లలో (2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ) భారత్ ఫైనల్ చేరిన ట్రెండ్‌ను ఈసారి కూడా కొనసాగిస్తుందని వారు భావిస్తున్నారు.

**ఫైనల్ లో తలపడేది ఎవరు?**

ఈసారి ఫైనల్ మ్యాచ్ ఎవరి మధ్య జరుగుతుందనే దానిపై నిపుణుల మధ్య ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.

భారత్ **vs** ఆస్ట్రేలియా: సుమారు 35 శాతం మంది నిపుణులు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ పోరు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

భారత్ **vs** సౌత్ ఆఫ్రికా: 30 శాతం మంది నిపుణులు 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్ రిపీట్ అవుతుందని, మళ్ళీ భారత్-సౌతాఫ్రికా తలపడతాయని భావిస్తున్నారు.

**సెమీ ఫైనల్ రేసులో నిలిచే జట్లు**

సునీల్ గవాస్కర్, ఆరోన్ ఫించ్, అలాన్ విల్కిన్స్ వంటి దిగ్గజాలు సెమీ ఫైనల్ చేరే జట్లపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్ తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు టాప్-4లో ఉండే అవకాశం ఉందని మెజారిటీ నిపుణులు చెబుతున్నారు. కొందరు అఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ జట్లకు కూడా స్వల్ప అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**ఎందుకు భారత్ కే విజయావకాశాలు?**

న్యూజిలాండ్ మాజీ బౌలర్ డానీ మోరిసన్ విశ్లేషణ ప్రకారం.. "భారత్ సొంత గడ్డపై ఆడుతోంది. ఇక్కడి పరిస్థితులు, పిచ్‌లపై వారికి పూర్తి అవగాహన ఉంది. ఈ బ్లూ జెర్సీని ఆపడం ఎవరికైనా కష్టమే". ఐపీఎల్ ఆడిన అనుభవం ఉండటం వల్ల విదేశీ ఆటగాళ్లు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, టీమిండియా బ్యాలెన్సుడుగా ఈసారి అద్భుతంగా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫిబ్రవరి 12న నమీబియాతో జరగబోయే మ్యాచ్ కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com